ANDHRA BHOOMI SECUNDERABAD
Phone No 74003.

ఉదయం ★ ★

Regd: A-309

ఆంధ్రభూమి

ఎడిటర్: గోరాశాస్త్రి

Dept. of Information and Public Relation, Hyd. A. P.
110347

పత్రికల సత్యాగ్రహం

విశాఖ, మే 26

ఇతర రాజ్యాధి నేతలకు, వారి సైన్యాలకు వ్యతిరేకంగా వార్తలు వ్యాసాలు ప్రచురించకుండా పత్రికలపై నిషేధాజ్ఞలు విధించడానికి వీలుకల్పించే బిల్లును ఉపసంహరించుకుంటే తప్ప ప్రభుత్వ వరాల ద్వారా వచ్చే వార్తలన్నిటిని బాయ్ కాట్ చేయడమో, అసలు పత్రికల ప్రచురణ మానివేయటమో, చేయగలమని లెబనాన్ పత్రికల సంఘాధ్యక్షుడు అన్నారు.

ఎ. పి. ఐ.

కల్తీ నిరోధక చట్టంపై పాలవారి అలుక

హైదరాబాదు మే 26

ఆహార కల్తీ నిరోధక చట్టాన్ని అన్యాయంగా అమలు పరుస్తున్నారని ఆరోపిస్తూ పాల, పెరుగు సరఫరా దారులు వంద మంది పైగా నిన్న కాకినాడలో సమ్మె చేసినట్టు నేడిక్కడకు చేరిన వార్తల వల్ల తెలియ వచ్చింది

పాలవారి సమ్మె ఫలితంగా హోటళ్ళలో మిల్క్ కొరతను వాడవలసి వచ్చింది. అయితే ఇళ్ళకు మాత్రం పాలు, పెరుగు సరఫరా జరిగింది. [ఎ. ఎన్. ఎస్.]

సంపుటి: 2 సంచిక: 221 ★ సికిందరాబాద్, 27-5-1962 ఆదివారం ★ 6 పేజీలు: 7 నయాపైసలు

'సోషలిజానికి అనుగుణ్యమైన విద్యావిధానం రూపొందించాలి'

లోకసభలో

కౌన్సిల్ కు ముగ్గురు కాంగ్రెసు అభ్యర్థులు పోటీలేకుండా ఎన్నిక

హైదరాబాదు, మే 26

రాష్ట్ర లెజిస్లేటివ్ కౌన్సిల్ కు స్థానిక సంస్థల నియోజక వర్గాల నుంచి రెండేళ్ళ కొకసారి జరిగే ఎన్నికలలో ముగురు కాంగ్రెస్ అభ్యర్థులు నేడు పోటీ లేకుండా ఎన్నికయ్యారు

వారి పేర్లు: శ్రీ ఏ హెచ్. శంకరరావు (నల్లగొండ), చెన్న కేశవరెడ్డి (కరీంనగర్) శ్రీమతి వి కమలకుమారి (కృష్ణా).

నామినేషన్ల ఉపసంహరణకు నేడు ఆఖరు రోజు జూన్ 15నాడు పోలింగ్ జరుగుతుంది.

స్థానిక సంస్థల నియోజక వర్గం నుంచి మరి ఎనుముగురు సభ్యులను ఎన్నుకోవలసి ఉన్నవి. (పిటిఐ)

శ్రీ గుల్హాతీ నగరానికి రాక

హైదరాబాదు మే 26

కృష్ణా, గోదావరి నదీ జలాల వినియోగ్యతు డు శ్రీ డి. యస్ గుల్హాతీ నేడు నగరానికి వచ్చారు. ఆయన యిక్కడ రాష్ట్ర ప్రభుత్వ ఇరిగేషన్ వ్యవహారాల సలహాదారు యస్. వెంకట కృష్ణయ్యర్, చీఫ్ ఇంజనీర్ శ్రీ వి. ఆర్. వెంకటరామన్, యితర అధికారులతో సంప్రదింపులు జరిపారు.

[illegible] తమకున్న పేర్కొన్న కొన్ని సమస్యలు సంబంధించిన వివరాలు [illegible] నిమిత్తం శ్రీ గుల్హాతీ [illegible] రాష్ట్రానికి వస్తారని తెలుస్తున్నది. [illegible] ఇక్కడ నుంచి బళ్ళారి రేపు [illegible] నుంచేర నమ్మ, కమిషన్ నిషేధకమ [illegible] సెలాఖలలోగా కేంద్ర ప్రభుత్వానికి సమర్పిస్తారని తెలుస్తున్నది

అన్నిపక్షాల సభ్యుల ఏకగ్రీవ అభ్యర్థన

ప్రాథమిక ఉపాధ్యాయుల స్థితిగతులను బాగుపరచడానికి చర్యలు గైకొనాలని సూచన

న్యూఢిల్లీ మే 26

సోషలిస్టు సమాజాన్ని స్థాపించాలన్న లక్ష్యానికి అనుగుణ్యమైన నూతన విద్యా విధానాన్ని రూపొందించాలని విద్యాశాఖ పద్ధులపై నేడు లోకసభలో జరిగిన అసంపూర్ణ చర్చ సందర్భంలో పలువురు సభ్యులు కోరారు.

ప్రస్తుతపు "కాలదోషం పట్టిన విద్యా విధానాన్ని" తిరిపార వేయాలని దేశంలో నిర్బంధ ప్రాథమిక విద్యా విధానాన్ని అమలు పరచడానికి సమర్థవంతమైన చర్యలు గైకోవాలని అన్ని పార్టీలకు చెందిన సభ్యులు ఏక కంఠంతో కోరారు

సభ్యులంతా ఏకగ్రీవంగా కోరిన మరో విషయం ప్రాథమికోపాధ్యాయుల జీతాలను హెచ్చించటం, రైలు ప్రయాణాలలో కన్సెషన్ ఇవ్వటం మొదలగు సౌకర్యాలు కల్పించడం ద్వారా వారి స్థితిగతులను బాగుపరచాలన్నది

ఇతర సూచనలలో విద్యాసంస్థలలో సముచిత ప్రమాణాలను నెలకొల్పడం జాతీయ సమైక్యతా సాధనకు తోడ్పడే విధంగా చరిత్ర పుస్తకాలను రచించడం, యూనివర్సిటీ విద్యాపీఠ కేంద్రం ఆలస్యమవుతుండటం మొదలగునవి ఉన్నాయి

గవర్నర్ దంపతులు అరక్ లోయ చేరిక

అరక్ లోయ మే 26

ఆంధ్రప్రదేశ్ గవర్నర్ శ్రీ భీమసేన్ సచార్ నేడు సతీసమేతంగా ఇక్కడికి వచ్చారు (పి. టి. ఐ.)

హాంకాంగ్ కుచైనానుంచి శుద్ధార్తుల వలస

ప్రస్తుతానికి ఆగిపోయిన సూచన

హాంకాంగ్, మే 26

కమ్యూనిస్టు చైనానుండి హాంకాంగ్ కు శాంతిరక్షకుల రాక నిన్న ఆగిపోయింది

కమ్యూనిస్టు ప్రభుత్వం, చైనానుండి శాంతిరక్షకులను హాంకాంగ్ కు రానియకుండా ఆపడానికి సరిహద్దు నిబంధనలను ఖచ్చితంగా అమలు పరుస్తున్నదని బ్రిటిష్ వలస అధికారులు భావిస్తున్నారు

సరిహద్దునుంచి బ్రిటిష్ సేనల్ని ఉపసంహరించు తోడడం జరిగింది గత మే మాసం ఒకటవ తేదీనిండి సుమారు 50,000 మంది చైనా శాంతిరక్షకుల్ని హాంకాంగ్ అధికారులు తమతలో బాధపడుతున్న చైనా ప్రాంతానికి తిరిగి పంపించేశారు ఆ శాంతిరక్షకుల కోసం నిర్మించిన శ్యాంపును కూల గొట్టించేస్తున్నట్టు ప్రభుత్వ ప్రతినిధి ప్రకటించారు

ఇంకముందు చైనా ప్రాంతం నుండి శాంతిరక్షకులు రారని ఏం నమ్మకమని అడిగితే కారణాలు మార్చి చెప్పించడానికి బ్రిటిష్ వలస అధికారులు నిరాకరించారు

గత శుక్రవారంనాడు సరిహద్దుదాటి హాంకాంగ్ చేరుకొన్న ఒకచైనా శాంతిరక్షకుడు తనతోపాటే వస్తూ వుండిన ఒక గుంపుకు చైనా గార్డులు అడ్డు పడి మీరు తిరిగి గ్రామాల్లోకి మీ పొల్లాల్లోకి వెళ్ళిపొండి అని అన్నారని వారిలో చాలా మంది చెనక్కు వెళ్ళిపోయారని చెప్పాడు. అయితే అతడు మరొక మిత్రునితో కలిసి సరిహద్దు దాటుకుపోకపోవటం గ్రహించారట చైనా గార్డును వారి సేమీ భయపెట్టడం లేదా నిర్బంధించడం గానీ చేయలేదట.

ఈ మధ్య చైనా ప్రాంతం తుపాకులు కాల్చిన ధ్వనికూడా విన రావటం లేదని కూడా సరిహద్దు పరిశీలకవర్గాల వల్ల తెలిసింది. దీనితో పరప్రాంతాలకు పారిపోతున్నట్టున్న శాంతిరక్షకుల మీద దౌర్జన్యాలు హింస చైనా వారు సాగిస్తూ లేనట్టు తెలుస్తోంది ప్రభుత్వం హింసకు పూనుకుంటే ఆకలితో మాడుతున్న ప్రజల్లో తీవ్రమైన వ్యతిరేకాందోళన ప్రారంభం కావచ్చునన్న భయమే ఇందుకు కారణం గావచ్చు

నాలుగు వారాలాలదాకా తమ ప్రాంతం నుంచి ప్రజలు శాంతిరక్షకులుగా ఇతర ప్రాంతాలకు తరలిపోకుండా కమ్యూనిస్టు చూస్తూ ఊరక ఎందుకు కూర్చున్నారో ఎందుకు వారిని ఆపలేదో అర్థం కావడం లేదు (ఏ పి)

అన్ని విభాగాలు ఉత్తమ బృందంగా పరిగణింపబడిన ఎన్. సి. సి. నాల్గవ ఆంధ్రా బటాలియన్ ప్రతినిధి గవర్నర్ శ్రీ భీమ్‌సేన్ సచార్ గత 19వ తేదీన కాకినాడలో బహుమతి ప్రదానం చేసినప్పటి దృశ్యం

నదీజలాలకు మారు బేరంగా విద్యుచ్ఛక్తి

ముఖ్యమంత్రుల స్థాయిలో చర్చలు జరగగలవని శ్రీ వెంకట్రామన్ ప్రకటన

మద్రాస్, మే 26

మద్రాస్‌నుంచి విద్యుత్ సరఫరా కోసం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేసిన అభ్యర్థనను పరిశీలించటం కోసం త్వరలోనే మంత్రుల స్థాయిలో సంభాషణలు జరుగవచ్చునని మద్రాసు ప్రభుత్వ విద్యుత్, పరిశ్రమ శాఖల మంత్రి శ్రీ ఆర్. వెంకట్రామన్ నేడు సూచించారు.

పత్రికల వారితో మాట్లాడుతూ శ్రీ వెంకట్రామన్ ఆంధ్రప్రదేశ్ విద్యుత్, నీటి పారుదల శాఖలమంత్రి శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి వ్రాసిన లేఖ తమకు అందిందని ఆంధ్రకు విద్యుత్ విషయంలో క్లిష్టపరిస్థితి ఏర్పడింది కాబట్టి, పదివేల కిలోవాట్లవిద్యుత్ శక్తిని సమకూర్చవలసినదిగా మద్రాసును ఆయన కోరారనీ తెలియ జేశారు అంతేగాక, చిత్తూరు సమీపంనుంచి మద్రాస్‌కు ప్రస్తుతం సరఫరా చేస్తున్న 3 500 కిలోవాట్ల విద్యుత్ శక్తిని ఆపుచెయ్యటానికి గూడా ఆంధ్రప్రదేశ్ మ అనుమతించ దగునని శ్రీ సుబ్బారెడ్డి సూచించారని ఆయన అన్నారు.

ఇచ్చిపుచ్చుకొనే ప్రాతిపదికపైన ఇరుగు పొరుగు రాష్ట్రాల విద్యుత్తు కొరతను తీర్చటానికి మద్రాసు సుముఖంగా వుందని క్రిందటి వారం శ్రీ వెంకట్రామన్ చేసిన ప్రకటనసరించి శ్రీ సుబ్బారెడ్డి మద్రాసు ప్రభుత్వానికి ఈ లేఖ వ్రాయటం జరిగింది.

మద్రాస్‌లో విద్యుత్ శక్తి మిగులంటూ ఏమీ లేకపోయినా ఇచ్చిపుచ్చుకొనే పద్ధతిమీద సాధ్యమైనంత వరకు ఆంధ్రకు విద్యుత్తును అందించటానికి మద్రాస్ రాష్ట్రం శాయశక్తులా కృషి చేస్తుందని శ్రీ వెంకట్రామన్ అన్నారు దాని అర్థం ఏమిటంటే మద్రాస్‌కు కావలసిన నీరును ఆంధ్ర విద్యుత్ సరఫరాకు బదులుగా ఇవ్వటమన్నమాట ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇప్పుడు అంతరగా విద్యుత్ కోసం అభ్యర్థన పంపింది కాబట్టి, రెండు రాష్ట్రాల ముఖ్యమంత్రులూ, ఇక ఈ విషయాన్ని త్వరలో చర్చిస్తారని శ్రీ వెంకట్రామన్ చెప్పడంరు ఈ ప్రాథమిక సంభాషణల అనంతరం దీనికి సంబంధిన రెండు రాష్ట్రాల మంత్రులూ కలుసుకొని విద్యుత్, నీటి ఒప్పందం గురించిన విషయాల్ని చర్చిస్తారని ఆయన తెలిపారు. అలాంటి ఒప్పందం రూపొందితే, అంతర్ రాష్ట్ర సహకారానికి అడొక చాంది కాగలదని ఆయన అన్నారు.

(పి, టి, ఐ.)

అంతర్జాతీయ సామరస్య సాధన

విదేశ విద్యార్థులు కృషి చేయాలని ప్రధాని ఉద్బోధ

శ్రీనగర్, మే 26

జాతివర్ణ బంధాలను త్రెంచే కార్యక్రమంలో, భారత విశ్వవిద్యాలయాలలో విద్య నభ్యసిస్తున్న విదేశ విద్యార్థులు సమర్థవంతమైన పాత్ర నిర్వహించాలని ప్రధాని నెహ్రూ నేడిక్కడ ఉద్బోధించారు

చష్మాషాహి వద్ద భారత సాంస్కృతిక వ్యవహారాల మండలి నిర్వహిస్తున్న వేసవి శిబిరంలో ప్రసంగిస్తూ ప్రధాని పైవిధంగా అన్నారు (పి. టి ఐ.)

విశ్వమానవ కళ్యాణానికి స్వప్రయోజనాల త్యాగం

మద్రాసు సన్మాన సభలో రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ ఉద్బోధ

మద్రాసు, మే 26

సర్వ వినాశనంనుంచి మానవజాతిని రక్షించే అత్యంత ప్రధానమైన కృషిలో వర్గ ప్రయోజనాలను జాతి ప్రయోజనాలను సయితం ప్రక్కకు నెట్టవలసిన అగత్యాన్ని రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ నేడు నొక్కి వక్కాణించారు.

అణ్వస్త్రాలమూలంగా ప్రపంచ చరిత్రలో అత్యంత క్లిష్టదశ ఏర్పడిందని ఆయన పేర్కొన్నారు.

అటంబాంబులు, హైడ్రోజన్ బాంబులు తెచ్చిపెట్టగల వినాశనాన్ని నివారించడానికి ప్రజానీకం అశక్తతో ముందుకు చూస్తున్నది ఇందుకు అభ్యుదయభావాన్ని దేశభక్తిని అలవరచుకోవాలి దేశభక్తికి మన పట్టణం, లేదా మనదేశానికి పరిమితమైన అర్థంకాకుండ యావత్తు ప్రపంచానికి అన్వయించే విధంగా అరం చెప్పుకోవాలి ఉన్నతమైన విశ్వమానవ ప్రేమను మనం పెంపొందించుకోవాలని నెడిక్కడ పౌర సన్మానసభలో ప్రసంగిస్తూ రాష్ట్రపతి వక్కాణించారు

విజ్ఞానానికన్నా వివేకం నేటి ప్రపంచంలో ఎక్కువగా కావలసి ఉన్నదని చెప్పారు

చెడగొట్టాలనేది మానవ స్వభావంలో చిరకాలంలో వస్తున్న కోరికేనని అయితే నేడు ఆకోరికకు తోడుగా అత్యంత శక్తివంతమైన సాధనాలు అందుగాటులో వున్నాయని డాక్టర్ రాధాకృష్ణన్ పేర్కొన్నారు

ప్రజల మనస్సు పరిణతి చెందితే విశ్వ ప్రదర్శించని పథంలో భవిష్యత్తు నిరాశాజనకంగా తయారయ్యే ప్రమాదంకలదని ఆయన హెచ్చరించారు

మద్రాసు కార్పొరేషన్ ఏర్పాటు చేసిన సన్మాన సభలో డాక్టర్ రాధాకృష్ణన్ ఉపన్యసించారు రాష్ట్రపతి బిరుదులను స్వీకరించిన తరువాత ఆయనకు జరిగిన సన్మానం జరగడం యిదే ప్రథమం

కాంగోలో కటాంగా విలీన అవకాశాలపై పరిశీలన

అదొలా షోంబే అంగీకారం

లియొపోల్డ్ విల్ మే 26

కాంగోలో కటాంగా విలీనం చేసే విషయంలో గల ముఖ్యసమస్యపై పరిష్కరించేందుకై నాలుగు సంహాలను ఏర్పాటు చేయడానికి అదొలా, షోంబేలు అంగీకరించినట్టు నెడిక్కడ ప్రకటిత మైంది.

జిల్లా కేంద్రాల్లో నేత్ర వైద్యుల నియామకం

హైదరాబాద్ మే 26

ఆంధ్రప్రదేశ్‌లోని జిల్లా ఆసుపత్రుల్లో నేత్ర వైద్యులను నియమించే ఒక పథకం రాష్ట్ర వైద్యశాఖ ఆలోచనలో ఉన్నట్లు తెలుస్తున్నది.

ఈ నేత్ర వైద్యులు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను, పంచాయతీ ముఖ్యస్థానాలను విరివిగా దర్శించుటకు కోరబడుతారు

ప్రాథమిక చర్యగా జిల్లా కేంద్రాలలో నేత్ర శిబిరాలు నడిపిస్తూ ఉన్నందున ఆర్తులకు ఎంతోలాభకరంగా ఉన్నది

మూడవ ప్రణాళికా కాలంలో మరుచినివారక పథకం అమలులోనికి వచ్చుటతో ఎవ్వరూ ఈ రోగంతో బాధపడరనీ, దీనివల్ల గ్రుడ్డితనం కల్గించే ఒక ప్రధాన కారణం నిర్మూలం చేయబడుతుందని వైద్యశాఖ ఆశిస్తున్నది. (ఎ ఎస్. ఎస్.)

కాశ్మీర్ పై చర్చకు మరో తేదీ నిర్ణయానికై సంప్రతింపులు

ఐక్యరాజ్యసమితి, మే 26

కాశ్మీర్ సమస్యను చర్చించేనిమిత్తం లోగడ నిర్ణయించినట్టుగా ఈ నెల 28వ తేదీన జరగవలసిఉన్న భద్రతామండలి సమావేశం ఆ తేదీనాడు జరగదని ఐక్యరాజ్యసమితి సమాచార కార్యాలయం నిన్న అధికారికంగా ప్రకటించినది.

సమావేశానికి మరోతేదీ నిర్ణయించే విషయంపై ఇంకా సమాలోచనలు కొనసాగుతూనే ఉన్నట్టు సమాచార కార్యాలయంలో తెలిపినట్టు స్పీకర్ ద్వారాఎనా వ్సర్ ప్రకటించారు

ఈవిధంగా సమావేశం తేదీలు నిర్ణయించటం తరువాత మార్పుచేయటం వల్ల అందరికీ కలుగుతున్న ఇబ్బందులను పురస్కరించుకొని ఇకమీదట సైనా భద్రతామండలి అధ్యక్షుని వాగ్దానం ప్రకారం ఈ విషయంలో భారత పాకిస్తాన్ దేశాలు రెండింటిలోను ముందుగా సంప్రదించటం జరగగలదని ఇండియా రాయబార వర్గాల వారు భావిస్తున్నారు

ఇంతకుపూర్వం రెండుసార్లు భద్రతామండలి కాశ్మీర్ చర్చకు తేదీలను నిర్ణయించిన పందర్భాలలో ఈ సమస్యపై కట్టస్థంగా ఉండగలమని ప్రకటించుకొన్న దేశాలవారు సైతం పాకిస్తాన్ ప్రతిపత్రులాఖాన్ ఒత్తిడికి ఊగిసలాడటం జరిగింది.

ఈఅధికార ప్రకటన వెలువడటానికి ముందు భద్రతామండలిలోని శాశ్వత సభ్యులు పెక్కు సమావేశాలు జరిపారు కాశ్మీర్ చాలా సున్నితమైన సమస్య అని తమ నిష్పక్షికవైఖరిని నిలుపుకోవాలంటె ఇండియా పాకిస్తాన్ [illegible] అంగీకరించనిదే శోక్యం

అవసరసర్వీసులకు విద్యుచ్ఛక్తి కోత మినహాయింపు

హైదరాబాద్, మే 26

రైళ్ళలు ఆసుపత్రులు నీరు సరఫరా హోటళ్ళు వంటి ప్రజోపకరమైన సంస్థలకు నెలకు 60 యూనిట్లకంటె మించకుండా విద్యుచ్ఛక్తిని వినియోగించుకొని విద్యుత్ కోతలకూ విద్యుచ్ఛక్తి పొదుపుకు నిబంధనలు వర్తించకుండా గత నెల ఒకటి నుంచీ మినహాయించారు

విద్యుచ్ఛక్తి హెచ్చరికల్ని లోగడ విధించిన నిబంధనలు ఈ కోతలు తరచుగా అమలు జరుగుచుండటం పత్రికా ప్రకటనలో పేర్కొనబడింది. (ఎ) నెలకు 60 యూనిట్లకంటె ఎక్కువ వాడుకొని వినిమయదారులకు (బి) సాయంత్రం గం. 6ల నుంచి గం. 10 వరకూ విద్యుచ్ఛక్తిని వాడుకొని మరుసటి వర్షపు సాయంత్రం పరిశ్రమకూ వాడుకొని వారికి ముప్పు [illegible]

(సి) సాయంత్రం గం. 6ల నుంచీ రాత్రి) గం. 10ల వరకూ 30 యూనిట్లకు మించకుండా వాడుకొని మరుసటి అవిచ్ఛిన్నంగా ఉత్పత్తి కొనసాగే రసాయనిం పరిశ్రమలవంటి వారి గ్రామిక కేంద్రాలకు (పి.టి ఐ.)

నాలుగవ ప్రణాళికలో చేర్చిన విద్యుచ్ఛక్తి పథకాలను ముందుగా చేపట్టే అవకాశం

ప్లానింగ్ కమిషన్ పరిశీలించ నున్నట్టు వెల్లడి

న్యూఢిల్లీ, మే 26

విద్యుచ్ఛక్తి ఉత్పత్తి లక్ష్యంలో ఏర్పడ్డ తరుగును బర్తీ చేసుకోడానికిగాను నాలుగవ ప్రణాళిక మొదటి సంవత్సరంలో చేపట్టడానికి ఉద్దేశించిన కొన్ని పథకాలను మూడవ ప్రణాళిక చివరి సంవత్సరంలోకి చేపటడానికిగల అవకాశాలను ప్లానింగ్ కమిషన్ పరిశీలిస్తుంది

ఇరిగేషన్ విద్యుచ్ఛక్తి మంత్రిత్వ శాఖ చేసిన ఈ ప్రతిపాదనను అమలు పరచినట్లయితే అదనంగా మూడు నాలుగు లక్షల కిలోవాట్ల విద్యుచ్ఛక్తి అవుతుంది

విధాన మార్పుకు లభ్యమయ్యే అవకాశాలను దృష్టిలో ఉంచుకొని ఈ ప్రతిపాదనను పరిశీలిస్తారు

లైసెన్సియోజక వర్గంలో పోలింగ్

శ్రీనగర్ మే 26

లడక్ లోని లైసెన్సియోజక వర్గంనుంచి కాశ్మీర్ అసెంబ్లీకి ఒక సభ్యుని ఎన్నుకోవటానికి గురువారం పోలింగ్ జరిగినది లడక్ ప్రధాన లామాగుమ్పా బసులా స్వతంత్ర అభ్యర్థి సిరింగ్ పాంచాక్ ముఖాముఖిగా పోటీ చేస్తున్నారు (పి. టి. ఐ)

యుద్ధప్రచారానికి స్వస్తిచెప్పాలని నిర్ణయం

అమెరికా రష్యాలమధ్య ఏకాభిప్రాయం

జనీవా మే 26

యుద్ధ సన్నాహాల్ని [illegible] పరోక్షంగా వివాద సమస్యల పరిష్కారానికి ప్రయత్నాల్ని కొండించాలని ఇవాళ రష్యా అమెరికా కలసి 17 రాష్ట్రాలతో కూడిన నిరాయుధీకరణ సంఘానికి విజ్ఞప్తిచేశాయి

యుద్ధం అనివార్యంఅన్న ధోరణిలో ప్రకటన చేయడాన్నికూడా నిరాయుధీకరణను సంఘం కొండించాలని కూడా ఉభయ రాజ్యాల సంయుక్త ప్రకటన విజ్ఞప్తిలో కుంది

మలేరియా సూక్ష్మజీవులు అంతుపట్టనివి. వాటిని కనుగొనడానికి సర్వేయలెన్స్ వర్కర్‌కు తోడ్పడండి. వ్యాధిని సంబంధించిన పూర్తి చరిత్ర. రక్తపరీక్ష ఇందుకు అవసరం.

మలేరియా నిర్మూలన పథకం
ప్రజారోగ్యశాఖ
ఆంధ్రప్రదేశ్

మెత్తగానడచు నార్టన్ సైకిళ్లు త్రొక్కుటకు సులభం!

ఖచ్చితమైన సాంకేతిక విలువతో అమర్చబడిన విడిభాగములతో అవి మీ జీవిత భాగస్వాములుగా నుండగలవు.
శ్రమలేకుండా త్రొక్కుటకు నోర్టన్ సైకిలు ఎక్కండి!
యితర ప్రఖ్యాతిగాంచిన బ్రాండులు
రాయల్ స్టార్ - అడ్మిరల్ మరియు హింద్
ASP/HC-139
మైసూరు ఆంధ్రప్రదేశ్‌లకు సెల్స్ ఆర్గనైజర్లు లిమిటెడ్
హిందుస్తాన్ డీలర్స్ లిమిటెడ్
కెంపెగౌడ రోడ్, బెంగుళూరు-1

పంచాంగ

ఆదివారం

27-5-1962

శ్రీ శుభకృతు సంవత్సర వైశాఖ బహుళ అష్టమి పగలు 11-32 వరకు శతభిషం పగలు 2-40 వరకూ వర్జ్యం రాత్రి 8-40 మొదలు 10-10 వరకూ దుర్ముహూర్తం నవమీతిథి.

వ్యాపారస్తులకు:-మార్కెట్టుబందు

రైతులకు,- వ్యవసాయపు పనులు ప్రారంభించుటకు మంచిదికాదు నిత్య కృత్య కార్యములు చూచుకోండి.

మంచిచెడ్డలు.-ప్రయాణాలకు గృహ మార్పులకు నూతన ప్రయత్నాలకు రాజీ పరిష్కారాలకు ప్రతి కూలము. పంచమ రాజకీయాలకు విద్యా ప్రయత్నాలకు వ్యాపారాలకు మంచిది. నిందలు డబ్బు నష్టము కలుగవచ్చు.

అదృష్ట సంఖ్యలు:-8-3-9

ఆంధ్రభూమి

ఆదివారం మే 27, 1962

భేతాళ పంచవింశతి

భేతాళ పంచ వింశతి వ్రాసిన మహామహుడెవరో గాని, నేటి అంతర్జాతీయ రంగంలో నడుస్తున్న అత్యద్భుత ఘట్టాలను చూడగలిగితే తన భావనా శక్తి చాలా నాసిరకానిదని అంగీకరించి ఉండును. కట్టు కథలను మించిపోయిన వింత పోకడలు పోతున్న పాకిస్తాన్, చైనా, అమెరికా, పాలకవర్గాలు ప్రాథమిక నీతినియమాలకు కూడా తిలోదకాలిస్తున్నారు. ఇండియా పై ఒత్తిడితెచ్చే సత్సంకల్పానికి లోనై చిత్ర విచిత్రమైన పొత్తులు కుదుర్చుకుంటున్నారు.

చైనా ప్రధాని చౌ-ఎన్-లై త్వరలో పాకిస్తాన్ రానున్నదని "డాన్" మొదలైన పాక్ పత్రికలు మొన్న ప్రముఖంగా వార్త ప్రకటించాయి పాకిస్తాన్‌కు ఆరిక సహాయం చేయడానికి చైనా ఆయత్తంగా ఉందని వివరాలు చర్చించుకుని స్నేహపూర్వకమైన ఒడంబడిక చేసుకోవడానికి సంప్రదింపుల కోసం చైనా ప్రధాని పాకిస్తాన్ రానున్నాడట. పనిలో పనిగా ఉభయదేశాలూ, తమ సరిహద్దుల గురించి కూడా ఒక ఏర్పాటుకు వస్తారట

"తనకు దూర కంతలేదు మెడకొక డోలు" అన్నట్లు, తన దేశీయులను రక్షుబాధ నుండి కాపాడలేక పోతున్న చైనా, పాకిస్తాన్‌కు ఆరిక సహాయం అయిపోతున్నదంటే ఏమనుకోవాలి, ఇంట్లో భార్యా పిల్లలను పస్తులకు గురిచేసి పొరుగువాళ్ళకు ధన సహాయం చేసే గృహస్థు వత్తగా చైనా పాలకవర్గం ప్రవర్తిస్తున్నది రష్యన్ పెక్కిషియను పోయి పోవడంతో చైనా పారిశ్రామిక రాభివృద్ధి కుంటువడింది వ్యవసాయ విధానం ధర్మమా అని ఆహారోత్పత్తి విపరీతంగా తగ్గిపోయి, అన్నార్తులయిన లక్షలాది చైనీయులు హాంకాంగ్ పారిపోతున్నారు స్వదేశంలో యధార్థం అలా ఉండగా పాకిస్తాన్‌కు ఆర్థికంగా, చైనా ఒరగబెట్టేదేముంది?

ఇక వాళ్ళిద్దరి మధ్యా సరిహద్దు ఒడంబడిక చూద్దామంటే మరింత హాస్యాస్పదంగాఉంది రెండుదేశాలూ కలిసే సరిహద్దు లెనిదే ఒడంబడిక ఏమిటి? అయితే పాక్ దురాక్రమణలో ఉన్న కాశ్మీర్ భాగానికి చైనాకు చెందిన సింకియాంగ్‌కి సరిహద్దు ఉన్నది అనగా పాకిస్తాన్‌కు హక్కులేని ప్రాంతంతో చైనా సరిహద్దుల్ని నిర్ణయించుకుంటున్నది అదే అందులోని విడ్డూరం

"మన శత్రువుకి శత్రువు మనకు మిత్రుడు" లాంటి సూత్రం పైన రెండు దేశాలూ వ్యవహరిస్తున్నట్లు మనకు చెందిన లడక్‌లో కొంతకిసంగ్ మీద చైనా ఆక్రమించుకుంటున్నది. అదికాక పన్నెండువేల చదరపు మైళ్ళ భూభాగాన్ని దురాక్రమణ జరిపింది. పాకిస్తాన్ కూడా కాశ్మీర్ లో అలాంటి దురాక్రమణదారే కనక, తోడు దొంగలిద్దరూ అపూర్వ స్నేహితులైనారు. ఇస్లామిక్ మత రాజ్యానికీ, కమ్యూనిస్టు రాజ్యానికీ పొత్తు! ఇంతకన్న విచిత్రం భేతాళ పంచవింశతిలో మాత్రం దొరుకుతుందా?

అమెరికా వైఖరి అంతకన్నా వింతగా ఉంది అమెరికాకూ కమ్యూనిస్టు చైనాకూపూర్తిగా చుక్కెదురు కమ్యూనిస్టు చైనా ఉనికినే అమెరికా ఇంకా గుర్తించలేదు అయితే అమెరికా పాకిస్తాన్ దేశాన్ని దతత చేసుకుంది. అపారమైన మిలిటరీ సహాయం చేసి పాకిస్తాన్ పాలక వర్గాన్ని పాలుపోసి పెంచింది రెండు దేశాల మధ్యా చెప్పలేనన్ని అనుబంధాలున్నాయి అయినప్పటికీ అమెరికా చూస్తుండగానే పాకిస్తాన్ చైనాతో కొత్త స్నేహాన్ని నెర్పుచుకుంటోంది. అందుకు పాకిస్తాన్‌ను హెచ్చరించడం పోయి అమెరికా ఇండియాకు తన ఆర్థిక సహాయాన్ని తగ్గించడానికి చూస్తున్నది పాకిస్తాన్‌ను పల్లెత్తు మాట అనలేదు చైనాతో చేస్తున్న స్నేహాన్ని నివారించలేదు అదిఅమెరికాదౌర్బల్యం

కమ్యూనిజం వ్యాప్తికి కంకణం కట్టుకొని కోట్లకొద్దీ ధనం ఖర్చుచేస్తున్న అమెరికా పాలకవర్గం ఇండియాలోని ప్రజాస్వామ్య సుస్థిరతను హర్షించలేకుండా ఉంది కాని అయూబ్‌ఖాన్ వంటి నియంత తమ వద్ద పొందుతున్న సహాయం పొందుతూనే తమ బద్ధ శత్రువులైన చైనా కమ్యూనిస్టులతో భుజం కలుపుతూంటే, జెదిరిపోయి, మరింతలాలిస్తూ బుజ్జగిస్తూ, అడిగిన కోరికలన్నీ తీరుస్తున్నది అమెరికా నిస్సహాయతనుఏమనుకోవడం?

ఇండియాధర్మమా అని మూడు దేశాలమధ్యా అతి విచిత్రమైన మైత్రి కుదిరింది. ఇండియాపట్ల ద్వేషం ముగ్గురికీ సమానధర్మం. ద్వేషకారణాలు మాత్రం అందరివీ వేర్వేరు. కమ్యూనిస్టు వ్యతిరేకకూటంలో చేరి మనం కూడా అమెరికాకు ఉపద్రవం కాలేదని అమెరికా కినుక గోవాచర్య వాళ్ళను మరింత గంగ వెర్రులెత్తించింది అలాగే కాశ్మీర్‌వల పాకిస్తాన్, దురాక్రమణ చేసిన చైనా, మనతో శత్రుత్వం పెంచుకుంటున్నది.

ఏమైనా, కాపిటలిస్టు అమెరికా పాకిస్తాన్. కమ్యూనిస్టు చైనా, మన మూలంగా ఒక్కత్రాటిమీదనిలబడ్డారంటే. అదీ విశేషమే ననాలి. తన ప్రజలకు ఆహారం చూపించలేని కమ్యూనిస్టు చైనా, లక్షలాదిగా కరువుపీడితులు హాంకాంగ్ పారిపోతూంటే చూసీచూడనంటూ ఊరుకుంటున్నది. మొహం అటుతిప్పేసి పాకిస్తాన్‌ను చిరునవ్వుతూ పలకరించి, ఆర్థిక సహాయం చేస్తానంటున్నది. హాంకాంగ్ చేరుకుంటున్న కమ్యూనిస్టుచైనా కాందిశీకులకు అశ్రయమిస్తానని అమెరికా ముందుకు వస్తున్నది. వాళ్లకు ఆహారధాన్యాలు పంపి ఆదుకుంటున్నది, అన్నార్తులయిన వారికి సహాయంచెయ్యడానికి అమెరికా సిదంగానేఉందిట. గాని కమ్యూనిస్టుచైనా లోపల ఉండిపోయినవారికి మాత్రం చెయ్యదట. పారిపోయివచ్చిన కాందిశీకులకే సహాయం చెస్తుందట.

చాణక్యుడూ మెకావెల్లీ కూడా పై మూడుదేశాలదగ్గిరా రాజకీయ కుటిలనీతితో ఓనమాలు నేర్చుకోవాలి నేటి అంతర్జాతీయ రాజకీయాలలో ఎత్తు పై ఎత్తులు భేతాళ పంచవింశతిలోని అభూత కల్పనలను నైతం మించిపోయాయి

సంగ్రహవార్తలు

పెద్ద గ్రేడ్, మే 26

యుగోస్లావ్ రచయితమిలోవాన్ నిర్బంధానికి కారణమైన "స్టాలిన్‌తో సంభాషణలు" అనే అతని పుస్తకాన్ని యుగోస్లావియా ప్రభుత్వం నిషేధించింది.

* * *

కొలంబో, మే 26

ప్రధాని బండారునాయకే హత్య వెనుకగల రాజకీయకారణాల పరిశీలించండుకు ఒక విచారణసంఘాన్ని త్వరలో ఏర్పాటుచేయనున్నట్లు సిలోన్ పార్లమెంటువాయకుడు సి పి డిసిల్వా నేడు ప్రకటించాడు

* * *

కొలంబో, మే 26

ప్రభుత్వ యాజమాన్యానఉన్న సిలోన్ పెట్రోలియం కార్పొరేషన్ సిలోన్‌లో చమురు ఉత్పత్తి అవకాశాలు అభివృద్ధికై విశేష దృష్యసహాయాన్ని అర్థించనున్నట్లు ఇరాక్ ఇక్కడ తెలిపింది

సిలోన్ తూర్పుప్రాంతంలో చమురు దొరికే అవకాశాలున్నట్టు యూనివర్సిటీ టింబరిశోధనలవల్ల తేలింది.

* * *

లండన్, మే 26

బార్‌బడాస్, ఆంటిగువా, డొమినికా, గ్రెనడా మోంట్సెరాట్ సెంట్ కిట్స్, సెంట్‌లుసియా, సెంట్ విన్ సెంట్ అనే ఎనిమిది ద్వీపాలు ఇక నుండి వెస్ట్‌ఇండీస్ ఫెడరేషన్‌గా వ్యవహరించటానికి ఉమ్మడి నిర్ణయం చేసుకొన్నవి. వెస్ట్‌ఇండీస్ ఫెడరేషన్‌కు రాజధాన్ని బార్‌బడాస్ ఉంటుంది ఈ వివయమై బ్రిటన్‌కు ఈ ఎనిమిదిద్వీపాల ప్రభుత్వాలకు ఒప్పందం కుదిరింది.

* * *

బాగ్దాద్ మే 26

ఇరాక్, తూర్పుజర్మనీ ఉభయ దేశాల రాజధానుల్లో దౌత్యకార్యాలయాలను స్థాపించడానికి నిర్ణయించుకున్నవి. ఇరాక్ ఇంకా తూర్పుజర్మనీని రష్యా అంగీకరించలేదు అయినా పెరుగుతున్న సంబంధాల దృష్ట్యా ఈ ఏర్పాటు జరుగుతున్నట్టు సమిష్టి ప్రకటనలో పేర్కొన్నారు.

* * *

జయనగర్ (బిహార్) మే 26

నేపాల్ తిరుగుబాటుదళాలు మరాన్ బజార్ పోలీసు జాట్‌పోస్టును కస్టమ్స్ చెకిపోస్టు ఆక్రమించుకొన్నాయని నేపాల్ కాంగ్రెసువర్గాలిక్కడ ప్రకటించినవి.

తిరుగుబాటుదార్లను నేపాల్ పోలీసులకు జరిగిన ఘర్షణలో ఒక పోలీసు అవాను, నలుగురు ఇతరులు గాయపడ్డట్టుకూడా తెలిసింది. తిరుగుబాటుదార్లు పోలీసు జాట్‌పోస్టునుండి కొన్ని ఆయుధాలు మందుగుండు సామగ్రిని తిరుగుబాటుదార్లు వశంచేసుకున్నారు.

* * *

ఆల్జీర్స్, మే 26

సెంట్రల్ ఆల్జీర్స్‌ప్రదేశాల్లో పెర్రరిస్టు రహస్యదళాలకి సాయుధ సైనికులకు మధ్య అరగంటవరకుజాపాజాపా కాల్పులు జరిగాయి. కాల్పులలో మొత్తం ముగ్గురు హతులయ్యారు. సైనికులు మూడుగంటలదాకా ఇల్లిల్లుగాలించి ముగ్గురు యువకుల్ని సబ్‌మెషిన్ గన్లతోసహా అరెస్టుచేశారు.

అమెరికా జోక్యమే లావోస్ సమస్య క్లిష్టతకు మూలం

కృశ్చేవ్ విమర్శ

మాస్కో, మే 26

బల్గేరియా కోవియెట్ యూనియన్ కమ్యూనిస్టుపార్టీలమధ్య ప్రభుత్వాల మధ్య వివాదాలేమీ లేవని రష్యా ప్రధాని నికితా కృశ్చేవ్ నెడొక సందేశంలో పేర్కొన్నారు.

ఇటీవల బల్గేరియాలో తామునేసిన పర్యటన ఉత్సాహ వంతంగా ఉపయోగకరంగా ఉన్నట్లు కోవియెట్ ప్రధాని కృశ్చేవ్ బల్గేరియన్ కమ్యూనిస్టుచైనా కాందిశీకులకు ఆశ్రయమిస్తానని అమెరికా ముందుకు వస్తున్నది. వాళ్లకు ఆహారధాన్యాలు పంపి ఆదుకుంటున్నది, అన్నార్తులయిన వారికి సహాయంచెయ్యడానికి అమెరికా సిదంగానేఉందిట. గాని కమ్యూనిస్టుచైనా లోపల ఉండిపోయినవారికి మాత్రం చెయ్యదట. పారిపోయివచ్చిన కాందిశీకులకే సహాయం చెస్తుందట.

రాజకీయ పర్యావలోకనం

స్పెయిన్, పోర్చుగల్ దేశాల నియంతలకు చుక్కెదురు

మూడు దశాబ్దాలుగా నియంతల ఉక్కు పాదాలకింద అణగారి నప్పటికీ. దారుణనిర్బంధాలకు, చిత హింసలకు గురిఅయినప్పటికి కూడా స్పెయిన్, పోర్చుగల్ దేశాల ప్రజలలో స్వాతంత్ర్యంపిపాసన నశించలేదని రుజువునిచే సంకేతాలనులినవస్తున్నాయి.

ప్రపంచమంతా మారింది. రాజకీయంగా ఎన్నో పరిణామాలు సంభవించాయి. ద్వితీయ ప్రపంచ సంగ్రామానంతరం పెక్కు దేశాలకు స్వాతంత్ర్యం లభించింది. స్టాలిన్ మరణానంతరం రష్యాలోనే ప్రజలకు కొంత స్వేచ్ఛలభించింది. కాని మార్పుల ప్రభావానికి ఏమాత్రం గురికాని దేశాలు రెండేరెండు ఉన్నాయి. స్పెయిన్ నియంత ఫ్రాంకో. పోర్చుగల్ నియంత సాలాజర్ మాత్రం ఇంకా వళుబలంతోనే పరిపాలనసాగిస్తున్నారు. సుదీర్ఘంగా కొనసాగిన తమ నియంతృత్వ పాలనలో ప్రతిపక్షాలనే పాటనే నామరూపాలు లేకుండా నిర్మూలించామని విర్రవీగుతున్న సమయంలో ఈ సంఘటనలు వారినుమ్మడిలో కలవరం కలిగించిఉండవచ్చు.

ఇంచుమించుగా ఒకే యీ సమయంలో ఆరెండు దేశాలలోను ప్రభుత్వాలవల్ల ప్రజల వ్యతిరేకం పెల్లుబికిగాక ప్రజల ఆకాంక్షలు అభివృద్ధికై విశేష దృష్యసహాయాన్ని అర్థించనున్నట్టు ఇరాక్ ఇక్కడ తెలిపింది

సిలోన్ తూర్పుప్రాంతంలో చమురు దొరికే అవకాశాలున్నట్టు యూనివర్సిటీ టింబరిశోధనలవల్ల తేలింది.

* * *

లండన్, మే 26

బార్‌బడాస్, ఆంటిగువా, డొమినికా, గ్రెనడా మోంట్సెరాట్ సెంట్ కిట్స్, సెంట్‌లుసియా, సెంట్ విన్ సెంట్ అనే ఎనిమిది ద్వీపాలు ఇక నుండి వెస్ట్‌ఇండీస్ ఫెడరేషన్‌గా వ్యవహరించటానికి ఉమ్మడి నిర్ణయం చేసుకొన్నవి. వెస్ట్‌ఇండీస్ ఫెడరేషన్‌కు రాజధాన్ని బార్‌బడాస్ ఉంటుంది ఈ వివయమై బ్రిటన్‌కు ఈ ఎనిమిదిద్వీపాల ప్రభుత్వాలకు ఒప్పందం కుదిరింది.

* * *

బాగ్దాద్ మే 26

ఇరాక్, తూర్పుజర్మనీ ఉభయ దేశాల రాజధానుల్లో దౌత్యకార్యాలయాలను స్థాపించడానికి నిర్ణయించుకున్నవి. ఇరాక్ ఇంకా తూర్పుజర్మనీని రష్యా అంగీకరించలేదు అయినా పెరుగుతున్న సంబంధాల దృష్ట్యా ఈ ఏర్పాటు జరుగుతున్నట్టు సమిష్టి ప్రకటనలో పేర్కొన్నారు.

* * *

జయనగర్ (బిహార్) మే 26

నేపాల్ తిరుగుబాటుదళాలు మరాన్ బజార్ పోలీసు జాట్‌పోస్టును కస్టమ్స్ చెకిపోస్టు ఆక్రమించుకొన్నాయని నేపాల్ కాంగ్రెసువర్గాలిక్కడ ప్రకటించినవి.

తిరుగుబాటుదార్లను నేపాల్ పోలీసులకు జరిగిన ఘర్షణలో ఒక పోలీసు అవాను, నలుగురు ఇతరులు గాయపడ్డట్టుకూడా తెలిసింది. తిరుగుబాటుదార్లు పోలీసు జాట్‌పోస్టునుండి కొన్ని ఆయుధాలు మందుగుండు సామగ్రిని తిరుగుబాటుదార్లు వశంచేసుకున్నారు.

* * *

ఆల్జీర్స్, మే 26

సెంట్రల్ ఆల్జీర్స్‌ప్రదేశాల్లో పెర్రరిస్టు రహస్యదళాలకి సాయుధ సైనికులకు మధ్య అరగంటవరకుజాపాజాపా కాల్పులు జరిగాయి. కాల్పులలో మొత్తం ముగ్గురు హతులయ్యారు. సైనికులు మూడుగంటలదాకా ఇల్లిల్లుగాలించి ముగ్గురు యువకుల్ని సబ్‌మెషిన్ గన్లతోసహా అరెస్టుచేశారు.

అమెరికా జోక్యమే లావోస్ సమస్య క్లిష్టతకు మూలం

కృశ్చేవ్ విమర్శ

మాస్కో, మే 26

బల్గేరియా సోవియెట్ యూనియన్ కమ్యూనిస్టుపార్టీలమధ్య ప్రభుత్వాల మధ్య వివాదాలేమీ లేవని రష్యా ప్రధాని నికితా కృశ్చేవ్ నెడొక సందేశంలో పేర్కొన్నారు.

ఇటీవల బల్గేరియాలో తామునేసిన పర్యటన ఉత్సాహ వంతంగా ఉపయోగకరంగా ఉన్నట్లు సోవియెట్ ప్రధాని కృశ్చేవ్ బల్గేరియన్ కమ్యూనిస్టుచైనా కాందిశీకులకు ఆశ్రయమిస్తానని అమెరికా ముందుకు వస్తున్నది. వాళ్లకు ఆహారధాన్యాలు పంపి ఆదుకుంటున్నది, అన్నార్తులయిన వారికి సహాయంచెయ్యడానికి అమెరికా సిదంగానేఉందిట. గాని కమ్యూనిస్టుచైనా లోపల ఉండిపోయినవారికి మాత్రం చెయ్యదట. పారిపోయివచ్చిన కాందిశీకులకే సహాయం చెస్తుందట.

జనవాణి

1961 కి పూర్వం రిటైర్డు టీచర్ల సమస్య

ఆర్యా:- భారత రిపబ్లిక్ అధ్యక్షులుగా విరమించిన శ్రీ రాజేంద్రప్రసాద్‌కు పెన్షన్ గాకయిస్తుపుడు కొత్తగ పెళ్ళిచేరి యిట్ నిమిత్తం సాలుకు 12వేలు యిదిగాక వైద్యసౌకర్యంకోసం అవకాశం సృష్టిస్తూ యిందేసౌకర్యం పండ్రెండేండ్లకు పూర్వం మనకీ నూతన రాజ్యాంగం అమలుకాకపూర్వం గవర్నరు జనరల్ విరమించిన శ్రీ రాజాజీకినివ్వదలచేయ బూనడం సంతోషదాయకమయిన విషయం అత్యున్నత పదవులు పెద్దజీతాలతో (కిందటి పేజీ తరువాయి)

కూడా ఆదేశాలనులో ట్రావెల్ చేస్తాడు. అదిథర్డ్ క్లాసు - అని మరి పెద్దగా మరో కేక వినిపించింది. ఈ కేకలమధ్య, హావాడుడిమధ్య అలజడిమధ్య ఒకానొక థర్డ్ క్లాసులోనుంచి అంగుష్ఠమాత్రుడైన ఒకవ్యక్తికి పరిశుద్ధదళభద్రధారి. టోపీకలిగినవాడు భుజమూలాలు తోలు సంచీతో శోభాయమానంగా ఉన్నవాడు ఒక మహాపురుషుడు ప్లాట్‌ఫాం మీద అవతరించి ముందు థెర్డ్స్ గారిని, ఆ తరువాత కొన్సిలర్లని. ఆ తరువాత ఇతర పెద్దలను వంగీయ సాంప్రదాయానుసారం గాఢాలింగనం చేసుకుని సరామర్శించి, పుష్పమాలాలంకృతుణ్ణి కావింపచేసుకునినసారి నాతోటి కెక్కిట్టు మాటకూడా ప్రస్తావించకుండా నేటు దాటి సపరివారంగా వెళ్ళి థెర్మన్ గారి డబల్ గుర్రాల బోగీలో ఆరోహితుడైమెరుపుతీగలా వెళ్ళిపోయాడు. ఇది కలకత్తా మహాళయుని స్వస్థల పునరాగమనగాథ. మరి నాటి కెక్కిట్టు మాటేమిటని మీరు అడగవచ్చు. మాస్టేషన్ మాస్టర్ గారు అంతకుముందే నన్ను హెచ్చరించి ఉంచాడు టికెట్టు అడగదగినవారు ఉంటారు. అడగదాని వారు ఉంటారు. కనిపెట్టి అడుగుతూ ఉండాలి" అని ఉపదేశించారు ఆ మరుసటి రోజున ఉదయం నాకు మళ్ళీ కలకత్తా మహాళయుని దర్శనమైంది. ఉదయం కాస్తకాఫీ సేవిద్దామని హోటల్‌కి వెళ్ళాను. అది మా ఊళ్ళో చాలా ప్రసిద్ధిగన్న హోటలు. అక్కడ ఓమూల ప్రొవ్రయిటరు స్పెషల్‌గా కామ్ స్వీయవాస్తాలతో తెచ్చి అమర్చిన కుర్చీపై సపరివారంగా ఆసీనుడై కలకత్తా మహాళయుడు 'భారతస్వాతంత్ర్యోద్యమ చరిత్ర'లోని రసవత్తరఘట్టాలను ఉన్నవ్రాస్తున్నాడు. "నేనే దేశం. దేశమే నేను. నాచరిత్రే దేశ చరిత్ర" ఇలాంటి అభిభాషణలు మధ్యమధ్యలో అవకాశాలలో వెల్లుల్లి ముక్కల్లాంటి చిరంగానివినిపిస్తున్నాయి. మధ్యలో ఉండిఉండికలకత్తామహాళయు 'అసలు శాసనోల్లంఘన మంటే ఏమిటి?' అని ప్రశ్నించాడు. పరివార సభ్యులు నిరుత్తరులైనారు. తరువాత కలకత్తా మహాళయుడు తానే స్వయంగా శాసనోల్లంఘనోద్యమ రహస్యాన్ని, తదనుపాన ప్రక్రియను సవివరంగా అభివర్ణించాడు.

"కలకత్తా కాంగ్రెస్ అంటే ఏమిటనుకున్నారు? అసలు కాంగ్రెస్ అంటేనే బ్రిటీష్ దొరలకుసింహాస్వప్నం, అందులోనూ వందేమాతరం మూలమంత్రం కనుక జన్మస్థానమైన వంగసీమ రాజధానిలో కాంగ్రెస్ మహాసభ జరగడం ఆ మహాసభకు నేను మనఊరివాణ్ణి మనఊరికంతా కీర్తితెచ్చే మహాలక్ష్యంతో విదేశవస్త్ర బహిష్కారం చేసి, టికెట్ కొనకనని శాసనోల్లంఘన దీక్షాకంకణం ధరించి విజయవంతంగా వెళ్లి వాపసం-" కలకత్తా మహాళయుడు ఇలా అన్నాడో లేదో పరివారసభ్యులు తాము కూచున్న స్థలవిషయాల్ని కూడా విస్మరించి కరతాళ ధ్వనులుచేసి 'జై కలకత్తా మోహాయ్' అని మిన్ను ముట్టేటట్టు హర్షధ్వానాలు చేసారు ఆ క్షణంలోనే నా చిన్నవాటి మిత్రునికి అతని అసలు పేరు 'రాముడైనా భీముడైనా' 'కలకత్తా మోహాయ్' అన్న అన్వర్థవాసుకరణం జరిగింది. "అయినా నిర్లిప్త కెక్కిట్టుగా కలకత్తా వెళ్ళడమంటే సామాన్యంగా ఉందా? మన పక్కనున్న హోల్టింగ్ స్టేషన్‌కు వెళ్ళాలంటేనే భయపడతాం. అంత దాకా ఎందుకు? ప్లాట్ ఫాం టికెట్టు లేకుండా ప్లాట్ ఫాం మీదికి వెళితే ఏ టి. సి అయినా కిలుపేస్తే మన పరువేమైపోనూ?" అనుకుంటాము అలాటప్పుడు 'భరతమాత' నిలువు బిగి నిర్లిప్త కెక్కిట్టుగా కలకత్తా వెళ్ళి కాంగ్రెస్ మహాసభ విషయ నిర్ణయ సమావేశంలో పాల్గొని, దేశ విముక్తికోసం తీర్మానాలు ప్రతిపాదించి మళ్ళీ నిర్లిప్త కెక్కిట్టుగా స్వస్థలానికి పునరాగమించడం మాటలా? ఇంతకన్న శాసనోల్లంఘనోద్యమానికి సాఫల్యం మరేముంది?" అని పరివార బృంద సభ్యులు బహువిధాలుగా కలకత్తా మహాళయుణ్ణి ప్రశంసించి, తలాటక రోజు అయినను డిన్నర్ ఎర్పాటుచేసి మరో రెండు పెగ్గులు. మరో రెండు ఉప్మాలు కాఫీలు అర్థరిల్చారు.

రోజులు, నెలలు సంవత్సరాలు గడిచాయి.

కలకత్తా మహాళయుని పుణ్యమా అని భారత దేశానికి స్వాతంత్ర్యం "ఇచ్చారు." ఈ లోగా సుభాష్ చేశాం తరంలో మరణించాడు. గాంధీజిని హత్య చేసారు పాకిస్తాన్ రెండు వేరుగా ఏకొద్ది కాలమో నిర్వహించి విరమించిన పెద్దలకు వారు కోరనిదే ఆశించనిదే కలుగజేసున్న యీసౌకర్యం చాలీ చాలని జీతాలతో అలమటిస్తూ జీతాలు పెంచమని సర్వీసు కాలం పొడిగించమని పెన్షను యిప్పించమని ఆశిస్తూ ఆరాధిస్తూ విరమించిన చిన్న ఉద్యోగులకును గలిగించాలనే ఆశక్తి లేకపోవడం ఆశ్చర్యం విచారం యిది సామ్యవాదప్రభుత్వ ధర్మమా?

అది చేస్తుంది కేంద్ర ప్రభుత్వం ధర్మం. కేంద్ర నిధులకు కేంద్రానికయిన రాష్ట్రాలకయిన వ్యక్తులకయిన ఒకటే ఏ సంస్కార మయిన పాక్షిక భావముతో చేసేది అధర్మమనిపించుకుంటుంది

ప్రాథమికోపాధ్యాయులు ఎన్నాళ్ళనుండో తమకు జీతాలు చాలవని, సర్వీసు కాలం పెంచమని, పెన్షన్ యిప్పించమని అనేక మార్లు ప్రభుత్వ దృష్టికి తెస్తూ వచ్చారు. ఎట్టకేలకు యిప్పటికయిన వారి మొరవిని ఆ సౌకర్యాలు కల్పిస్తునందుకు ప్రభుత్వానిన్ని అభినందించుచున్నాను. అయితే యీ పెన్షన్ సౌకర్యం 1961 కి పూర్వం రిటైరు, అయిన టీచర్లకు వర్తించ నట్లుగా ప్రభుత్వపు వార్తలు పత్రికలలో వింటున్నాము యింత కాలముగ ఆందోళన చెస్తూ 1961 కి పూర్వమె విరమించిన ఉపాధ్యాయులకే సర్వీసు పొడిగింపుగాని. పెన్షన్ గాని వర్తింప చెయక పోవడం ధర్మమా?

1947 దరిమిలా నుండిగాని. లేదా రెండవ పేకమీషన్ వేసిన దిమ్మట నుండిగాని విరమించిన ఉపాధ్యాయులకు పెన్షన్ వర్తింపచేట్లుగా శాస్త్రి ప్రభుత్వం ఏర్పాటు చేయాలని, యిందుకై కేంద్ర ప్రభుత్వం కొత్యం గలిగించుకోవాలని. దీని కోసం శాసన సభల్లోగల ఉపాధ్యాయ ప్రతినిధులు కృషిచేయాలని ఉపాధ్యాయ సంఘాలు ఆందోళన చేయాలని ప్రార్థిస్తున్నాను.

యీవ్యవహారం ప్రభుత్వం శాస్త్ర ఉదారంగ విచారించి న్యాయం గలిగిస్తుందని ఆశిస్తున్నాను.

పొన్నమండ యు. వి. రెడ్డి

రిటైర్డుటీచరు,

రాష్ట్రంలో మశూచి తగ్గు ముఖం

హైదరాబాదు, మే 26

రాష్ట్రంలోని అంటు వ్యాధులను గూర్చి నేడు విడుదలైన ఒక నివేదిక ప్రకారం ఆంధ్రప్రదేశ్‌లో మశూచి వ్యాధి తగ్గుముఖం పట్టింది.

మార్చి నెలలో ఈ వ్యాధి 47 మందికి సోకి 101 మంది మరణించగా పోయిన ఏప్రిలు మాసంలో 307 మంది మాత్రమే దీనికి గురై 91 మంది మరణించారు

శ్రీకాకుళం, విశాఖపట్టణం తూర్పు గోదావరి పశ్చిమ గోదావరి, కృష్ణా, గుంటూరు, నెల్లూరు, కర్నూలు కడప అనంతపురం చిత్తూరు ఆదిలాబాద్ నిజామాబాద్, మహబూబ్‌నగర్ విశాల హైదరాబాదు జిల్లాలలో అక్కడక్కడ ఒకటి రెండూ మశూచికం కేసులు వర్తమానంవచ్చినట్లు నివేదికలో ఉన్నది.

ప్రజారోగ్య శాఖ వారు 79,553 టీకాలు వేశారు. అందులో 15,505 రోగం వ్యాపించిన లేక వ్యాపించే భయం ఉన్న ప్రాంతాల్లో వేశారు.

నివేదిక ప్రకారం ఆంధ్రప్రదేశ్‌లో కూడ ఏప్రిల్ మాసంలో ఇక్కడ కలరా పోలేదు. ఇనప్పటికి అవసరమైన నిరోధక చర్యలు గైకొనబడ్డవి.

ఈ మాసంలో ప్లేగును గూర్చి కూడ వార్తలు రాలేదు. ఇనప్పటికిఎక్కువగా ఈ వ్యాధి కనబడే స్థానాల్లో వ్యాధి నిరోధక చర్యలు తీసుకోబడ్డవి.

జ్వరాల ఆసుపత్రిలో ఈ మాసం చేర్చుకోబడ్డ 61 డిప్తీరియా రోగులలోను ఒక్కడు చనిపోయాడు. పై ఆసుపత్రిలో 31 మంది ఉదర వ్యాధికి గాను చేర్చుకోబడ్డారు రాష్ట్రంలో ఏప్రిలు నెలలో మూడు కేసులు పోలియో మైయిలిటిస్ విరిపోర్టు ఐనవి.

హిందీ ఆర్ట్సు కాలేజీలో 3 సంవత్సరాల డిగ్రీ కోర్సు

హైదరాబాదు, మే 26

హైదరాబాదులోని హిందీ మహా విద్యాలయం (హిందీ బోధన భాషగా గల కళాశాలలో, రాబోవు విద్యా సంవత్సరం నుండి అనగా జూన్ 1962 నుండి 3 సంవత్సరాల బి. ఏ. డిగ్రీ కోర్సును హిందీ బోధన భాషగా. ఈ క్రింద తెలిపిన గ్రూపులలో, ప్రారంభించుటకు ఉస్మానియా విద్యాశిఖరంగీకరించింది. ఆధునిక భాష, సంస్కృతం, చరిత్ర ఆధునిక భాష, సంస్కృతం, ఎకనామిక్స్, చరిత్ర,పొలిటికల్ సైన్సు ఎకనామిక్స్, భాష అంటే తెలుగు గాని హిందీ కానిఉండవచ్చు.

ఈ కళాశాల జూన్ 1961 నుండి స్థాపింపబడి, విద్యార్థుల మొదటి బృందం 1962 ఏప్రిల్ పి. యు. సి పరీక్షకు పంపబడ్డది. ఈ కళాశాలలో కాలు పెట్టిన కిర్యుఅతూ ప్రవేశం కలదు.

(ఎ.ఎస్.ఎస్.)

* యథాలాపం *

అర్థనగ్నంగా బాలకృష్ణులమై గోలీలాడిన చిన్నవాటిమంది "కలకత్తా మహాళయుడు" నా అప్త మిత్రుడు ఇరుగుపొరుగు పోర్షన్లలో కాపరాలు ఉన్నమాట అలా ఉంచి మేము ఒకే కంచంలో తిని ఒకేనుంచంలో పడుకుని, ఒకే గరల్‌తో ఒకేసారి రొమాన్స్ చేసి కొటుకుని రాజీపడినంత స్నేహంచేశాం. కలకత్తా మహాళయుడు "కలకత్తామహాళయుడై" భారత దేశ చరిత్రలో తన పేరును నువర్ణాక్షరాలతో లిఖింప చేసుకునేటంత కీర్తిశిఖరాన్ని అరోహిస్తాడని నాముట్టుకుశేను. చిన్నవాడైతే అనుకోలేదుకాని "కలకత్తామహాళయుడి"లో ఈమహాలక్షణాలునివురు తిప్పినవప్పుడాగి ఉన్నాయని, అతడు మహాళయత్వాన్ని పొందిన తరువాత గ్రహించగలిగాను.

అసలు "కలకత్తా మహాళయునికి," "కలకత్తా మోహాయ్" అనే ఈ అన్వర్థ నామం కలగడానికి ఓ చిన్న గాథఉంది. అప్పటికింకా కలకత్తా మహాళయుడు మామూలు శర్మగానో, శాస్త్రిగానో, రావుగానో, మామూలుపేరు మాత్రమే ధరించి ఉన్నాడు ఇరవై సంవత్సరాల వయస్సు దాదాపుగా మళ్ళీ పోతున్నా థర్డ్ ఫారం క్లాస్‌లోనే శాశ్వత సభ్యత్వాన్ని కొన సాగిస్తున్నాడు. కలకత్తా మహాళయుడు పూర్వాశ్రమంలో థర్డ్ ఫారం క్లాస్ శాశ్వత సభ్యులుగా ఉన్నప్పుడు. ఎందరో వాపంటి అనామకులు చలి కేంద్రలో నీళ్ళుపోసే వ్యక్తిని కలిసినట్టు. అతన్ని కలిసి వెళ్ళిపోయారు. కాని అతను మాత్రం అక్కాసు వదల్లేదు. ఆలాగున బెంచీవదల్లేదు. అందరికీ తన ప్రెజెంటుచెప్పి, మాస్టరు కాస్తకన్నుమరగగానే బయటకు ఉడాయించి. హైస్కూలు ఫ్యూనూ! పెండుని ఆజ్ఞాపించి బంతులూ, బాట్లు ఉండే బాక్సుల్ని గడి తెరిపించుకొని లాస్టు

ఆంధ్రభూమి

27-5-1962 ఆదివారం

వివిధ వ్యాసావళి

యుద్ధోన్మాదానికి సాంస్కృతిక వికాసమే చికిత్సా మార్గం

సర్వ విధాలా విపాళ పేమవని కొన్ని శతాబ్దాలవరకు కూడా సమాజం లోలు కోవేదని తెలిసికూడా వేలాది సంవత్సరాలు గడిచినా మానవులు ఇంకా యుద్ధాలకు పూనుకుంటూనే ఉన్నారు. అసలు మానవులు ఇలా పరస్పరహత్యాకాండకు దిగజారేటుగా ప్రేరేపించే మూలకారణమేది? అనే ప్రశ్నపై గౌతముడి కాలాన్నించీ గాంధీజీ జీవిత కాలంవరకూ మహామేధావులు జిజ్ఞాస కొనసాగిస్తూనే వచ్చారు. ఆర్థిక శాస్త్రవేత్తలు, రాజనీతిజ్ఞులు, ప్రభుత్వాధినేతలు, మతప్రవక్తలు ఎవరికి తోచిన పట్టుగా వారు ఏదో ఒక సమాధానం చెప్పాలని ప్రయత్నించారు. ఇలాటి ప్రయత్నాలలో 1932 లో ప్రపంచ ప్రఖ్యాత విజ్ఞాన శాస్త్రవేత్త ఐన్‌స్టీన్‌కు-ఆధునిక మనస్తత్వ శాస్త్ర పితామహుడైన సిగ్మండ్ ఫ్రాయిడ్‌కు మధ్య జరిగిన ఉత్తర ప్రత్యుత్తరాలు చిదస్మరణీయమైన ఒక ఘట్టమని చెప్పవచ్చు.

కేవలం శాస్త్రవేత్తగానే గాక మానవతావాదిగా మనుష్యులను యుద్ధాలకు పురికొల్పే మానసిక ప్రేరణలేవో వరిశీల నాత్మకంగా వివరించవలసిందిగా ఐన్‌స్టీన్ ఫ్రాయిడ్‌ను కోరారు. విదేశస్థుడనుంచి ఫ్రాయిడ్ అలేఖకు సమాధానం వ్రాశారు. నానాజాతి సమితికి చెందిన అంతర్జాతీయ వైజ్ఞానిక సహకార సంస్థ నిర్వహించిన కార్యక్రమాలలో ఈ మహామేధావుల ఇద్దరిమధ్య జరిగిన ఉత్తర ప్రత్యుత్తరాలు ఒక విశిష్టాశం. ప్రశ్నాదూషంలోనే ఆనలు ఈ సమస్యకు ఐన్‌స్టీన్ కొంతవరకు సమాధాన మిచ్చారు. ఆ అంశాలనే మనస్తత్వ శాస్త్ర రీత్యా ఫ్రాయిడ్ వ్యవహరించారు.

ఫ్రాయిడ్ లేఖలోని తుదిగువభాగాలు మూలసమస్యపై ఆనాడు ఆయన వెలిబుచ్చిన అభిప్రాయాలను తెలియచేస్తాయి. పూర్తిగా కాకపోయినా కొంతవరకైనా వా అనాటివలెనే ఈనాడు కూడా మానవ ప్రవృత్తి యుద్ధాలకు దారితీసే వారి చర్యలకు మూలకారణమైన ప్రాబల్యాలను తెలుపుతాయి.

ఐన్‌స్టీన్ తన లేఖలో "ధర్మం బలం" అనే రెండింటికి గల సంబంధం దృష్ట్యా యుద్ధ ప్రేరణలను ప్రాస్తావించారు. ఈ సమస్య పరిశీలనకు అదే ప్రక్రమమైన ప్రాతిపదిక అని ఫ్రాయిడ్ తమ సమాధానంలో ముందుగా పేర్కొన్నారు. కాని అందులో "బలం" అనే పదానికి బదులుగా కొంతవరకూ కఠినంగా కనుపించినప్పటికి "దౌర్జన్యం" అనే పదాన్ని కూడ వాడగోరుతానని ఫ్రాయిడ్ అన్నారు. "ధర్మం" "దౌర్జన్యం" పరస్పర విరుద్ధ శక్తులకు పరాకాష్ఠగా నేడు మనకు గోచరిస్తున్నాయి. నిజానికి అవి రెండూ ఒకదానిలోనుంచి ఒకటి ఉద్భవించాయని అత్యంత ప్రాచీన దశనుంచీ పరిశీలిస్తే బోధపడకమానదని ఫ్రాయిడ్ అన్నారు.

ఫ్రాయిడ్ లేఖలోని మరికొన్ని భాగాలను దిగువ పేర్కొంటున్నాము: మానవులుసిద్ధ తమతమ ప్రయోజనాల విషయంలో శేకత్తే సంఘర్షణలు దౌర్జన్య ప్రయోగంద్వారా పరిష్కరించుకోవడం సర్వత్రా కానవస్తున్న విషయం. ప్రశుగణాల విషయంలోనూ యిదే. వాటి కలిమిలమని మానవులు విశ్వసించే అవసరంకూడా ఏమీ లేదు. మానవులకు అభిప్రాయాల విషయంలో చెలరేగే ఘర్షణలు పూర్తిగా వాస్తవిక అంశాల కతీతమైన భావసంపర్కాలుగా ఆత్మగత సాయి వంటుకునే వివాదాలకు మరోపరిష్కార విధానం అవసరమని తోస్తున్నది. విజ్ఞానికి సమస్య ఈ క్లిష్టరూపాన్ని పొందటం తరువాత దశలోనే సంభవించింది. కొది సంఖ్యలో కలసి నివసించిన మానవ గణాలలో ప్రాంతభేదములో ఏ సొత్తు ఎవరిక చెందిందనే విషయం లేక ఎవరిమాట చెల్లుబడి కావాలనే విషయం కేవలం కండబలంతోటే నిర్ణయమౌతుండేది. త్వరితకాలంలోనే ఈ కండబలం స్థానాన్ని ఉపకరణాలు లేక పరికరాలు ఆక్రమించుకున్నాయి. దానిలో మేలి రకపు ఆయుధాలు ఉన్నవారు లేక వాటి మనుయోగించడంలో యితరులను మించిన నైపుణ్యంగలవారు విజేతలుగా వెలిగడటం సంభవిస్తూ వచ్చింది. ఆయుధాలనేవి ప్రవేశ పెట్టబడిన తుణంనుంచీ యేదో అధికృత కేవలం పాశవికమైన కండబలాబలం స్థానాన్ని ఆక్రమించుకొన్నట్లుంది. కాని పోరాటం ప్రధానోద్దేశం మాత్రం యథాతథంగానే ఉండిపోయింది.

ప్రత్యర్థులలో ఏదో ఒక వర్గం తమ హక్కులను లేక తమ లక్ష్యాలను ఎదుటివారు తమ బలాన్ని అడుగంటజేసి నష్టం కలిగించటంతో పదులుకోవలసి వస్తుందేది విజేత దౌర్జన్యం సరాసరితనిని వామమార్గాలు లేకుండా చేయకలిగితే అంటే చంపివేయకలిగితే ఈ ఉద్దేశ్యం పూర్తిగా నెరవేరినటు ప్రత్యర్థి వ్యతిరేక తనేదీ విరిగి తలెత్తదు. అతనికి వటిన దుర్గతి యితరులకు తన మార్గాన్ని అనుసరించకుండా హెచ్చరిస్తుంది. శత్రువును వధించటం సహజనిర్దేశమైన మనోప్రవృత్తి తోని ఒక తోకడకు సంతుష్టిని కలిగిస్తుంది. సజీవంగానే నిర్బంధిత స్థితిలో ఉంచటం ద్వారా శత్రువుచేత ఉపయోగకరమైన సేవలు చేయించుకోవచ్చునన్నభావన వధించాలనే కోర్కెకు అడ్డుగా నిలుస్తుంది. ఆ సందర్భంలో విజేత తనశత్రువుని చంపటానికి మారుగా పాదాక్రాంతం చేసుకోవటం ద్వారానే సంతుష్టి చెందవచ్చు. శత్రువును సజీవంగా వదలివేయటం అనే భావనకు యిదే హాంది. కాని అతర్వాత వచాతిమైన ప్రత్యర్థి ప్రతీకార దాహంతో సంచరిండే ప్రమాదాన్ని విజేత ఎదుర్కొనలిసి వస్తుంది.

"అత్యధికంగా బలం కలవారి అధిపత్యం వాస్తవికమైన హింసలేక తెలివి తేటలతోకూడిన హింసాధిపత్యం అనేదే సహజ సిద్ధమైన పరిస్థితి. పరిణామ క్రమంలో ఈ రకపు ఆధిపత్యమనేది

> ద్వితీయప్రపంచ సంగ్రామానికిపూర్వం 1931 లో స్వర్గీయ ఐన్‌స్టన్ వ్రాసిన లేఖకు స్వర్గీయ సిగ్మండ్ ఫ్రాయిడ్ సమాధానం.

మార్పు చెందుతూ వచ్చింది. హింసలోనుంచి ధర్మానికి లేక న్యాయానికి ఒక మార్గం గోచరించింది. ఆ మార్గం ఏమిటి? దీనికి ఒకే మార్గం వున్నట్టుగా విశ్వాసం కలుగుతున్నది. ఒక వ్యక్తి బలాధిక్యతను బలహీనులయి నప్పటికీని పెక్కుమంది సంఘటితులైన వక్షంలో ప్రతిఘటించి నిలువ చన్నదనేదే యీ మార్గానికి ఆధారం. దౌర్జన్యాన్ని సమైక్యత ద్వారా విఫలం చేయవచ్చు. సంఘటితులైనవారి బలమే ఆ వంటి వ్యక్తి హింసకు వ్యతిరిక్తమైన న్యాయంగా రూపొందుతున్నది. అనిధంగా సమాజ బలమే ధర్మం"గా రూపొందుతుందని అవగాహన చేసుకోవచ్చు. ఈ సంఘటిత వ్యక్తుల బలం కూడా హింసాప్రవృత్తి కలిగినదే. ప్రతిఘటంచే యే వ్యక్తిపై నైనా ప్రయోగించటానికి సర్వసిద్ధమే. హింసాయుత మార్గంలోని వ్యక్తుల సమసరించిన పద్ధతులనే ఉపయోగిస్తూ అదే లక్ష్యాలను అనుగమించటం అగుపడుతుంది ఇక మిగిలిన భేదమల్లా చెల్లుబడయ్యేది ఒక వ్యక్తి హింసకాక సామాజిక దౌరవ్యమేనని చెప్పవచ్చు. దౌర్జన్యంనుంచి న్యాయం లేక ధర్మం అనేస్థితికి జరిగే పరిణామం ప్రయోజనకరం కావడానికి ఒకమానసికమైన వాతావరణం అవసరం అధికసంఖ్యాకుల సంఘటన సుస్థిరంగా చిరకాలంగా నిలిచెదిగా ఉండటం అవసరం, మితిమీరి పెత్తనం చలాయించే యేదో ఒక వ్యక్తిని ప్రతిఘటించే లక్ష్యంతో ఏర్పడి దానిని పారించినవెంటనే అంతరించే వక్షంలో దాని వల్ల కలిగే ఫలితం శూన్యం కాను బలాధిక్యుడని భావించే మరోవ్యక్తి హింసద్వారానే తన యజమాన్యాన్ని నిలకొల్పటానికి తిరిగి ప్రయత్నించవచ్చు దీనితో ఇక ఈ వ్యవహారమంతా నిరవధికంగా పునరావృతం అవుతునే వుంటుంది. సమైక్యతను శాశ్వతంగా కొనసాగించాలి. క్రమబద్ధం చేయాలి, తిరుగుబాట్లు మొదలైనవాటిని ముందుగానే వూహించి నిరోధించేందు కవసరమైన నియమాలను నిబంధనను రూపొందించుకోవాలి. ఈ నిబంధనలను లేక శాసనాలను అందరూ పాటించేలాగ చేసే నిమిత్తం, న్యాయసమ్మతమైన దౌర్జన్య చర్యలను అమలుజరుపే నిమిత్తం తగిన అధికారకవ్యవస్థను నెలకొల్పాలి, ఈ విధమైన సామాజిక ప్రయోజనాలను గుర్తించటంవల్ల దానిలో సంఘటితులైన వ్యక్తులమధ్య ఉద్వేగామబంధాలు పెంపొందుతాయి, ఐక్యత, ఇలానికి కాధారమనే భావన నెలకొంటుంది.

"సభ్యులఉద్వేగానుబంధాలవల్లనంఘటితమైన విస్తృతసంఘటనలో వ్యక్తులు తమ అధికారాలను కేంద్రీకృతం చేయటం తద్వారా దౌర్జన్యాన్ని జయించం అనేదే యింతవరకూ చర్చించినదానిలో ప్రాథమిక సూత్రాలు స్థూలంగా పేర్కొన్నాని యీ భావాన్ని వలుర కాలుగా విస్పష్టీకరించే చెప్పకోవలసివుంది

సమాన బలవంతులైన వ్యక్తులతో సమాజం కూడివున్నంతకాలం పరిస్థితిలో క్లిష్టత ఏమీఉండదు. సామాజిక జీవిత భద్రతకు హామీ కలిగించే నిమిత్తం ప్రతివ్యక్తి తన బలాన్ని దౌర్జన్య చర్యలలో సహితం ఉపయోగించేందుకైతన వ్యక్తిగత స్వేచ్ఛను ఎంతమేరకు పరిత్యజించవలసి వుంటుందనే విషయాన్ని సామాజిక శాసనాలు నిర్ణయిస్తాయి. కాని ఈ రకమైన సమానత్వాన్ని పొందాలని వారు వత్తిడిచేస్తారు. సమాజంలో పెక్కు చారిత్రకశక్తులకారణంగా అధికారం చేతులుమారే సందర్భాలలో పైన పేర్కొన్న రెండవ లక్షణం అత్యంత ప్రాధాన్యతను పొందుతుంది అటువంటి సందర్భాలలో అధికారవ్యవస్థ పంపిణీలలో పంభవించిన కొత్తమార్పులకను గుణ్యంగా 'ధర్మం' అనేది పరివర్తనకు చెందుతుంది. పాలకవర్గం మార్పులను గుర్తించటానికి నిరాకరించటం తిరుగుబాటుకు అంతర్యుద్ధానికి దారితీస్తుంది. దానిమూలంగా శాసన బద్ధమైన వ్యవస్థకు తాత్కాలికంగా ఉద్వాసన చెప్పటం జరుగుతుంది. దౌర్జన్యం ద్వారా పరిష్కారాలను సాధించాలని ప్రయత్నాలు సాగుతాయి. దీని పర్యవసానంగా నూతన శాసనాల వ్యవస్థ నెలకొంటుంది. శాసనాలలో మార్పులు సంభవించేందుకు మరోరకమైన పద్ధతికూడా ఉంది. ఆ మార్పులలో శాంతియుత విధానం ఒకటి సమాజంలోని సభ్యుల సాంస్కృతిక పరివర్తనలోనే ఈ మార్గం గర్భితం అయివున్నది.

"సమాజంలోని వివిధ వర్గాలమధ్య చెలరేగే సంఘర్షణలలో కూడా దౌర్జన్యయుత పరిష్కారాలను విధానాన లేదనే విషయం దీనివల్ల స్పష్టమవుతుంది ఒకచోట కలిసి నివశించేవారిలో అనుదినం సంభవించే ఉమ్మడి అవసరాలు ఆందోళనలు మొదలైన హటివల్ల యిటువంటి సంఘర్షణలు త్వరితగతిలో పరిసమాప్తి మవుతుంటాయి. అంటి అటువంటి పరిస్థితులలో శాంతియుత పరిష్కారం సాధ్యమని పోనపడుతున్నది మానవజాతి చరిత్రను ఒక్కసారి అవలోకిస్తే ఒక విషయానికి సమరసత్వ వ్యవస్థ సిద్ధాంతికంగా ఊహించుకొనవలసిందిమాత్రమే ప్రప్రథమం సంచీకూడా సమాజం స్త్రీ పురుషులు తల్లిదండ్రులు జారి సంతానం యుద్ధాలు విజయాలు మొదలైనవాటి వల్ల కలిగే విజేతలు పరాజితులు ప్రభువులు వారిజానిసలు అనే అసమాన బలాద్యులతో కూడుకొనిఉన్నదనే విషయం వాస్తవపరిస్థితిని క్లిష్టతరంగా చేస్తుంది. సామాజిక న్యాయం వివిధ స్థాయిలలోను అసమానతతోకూడిన అధికార వ్యక్తీకరణగా రూపొందుతుంది సమాజంలో యాజమాన్యం సహించే సభ్యులు తమకోసమై శాసనాలను రూపొందిస్తారు వాటిలో పాలితుల హక్కులకు అవకాశమైనా స్థానం వుండదు అమీదట సమాజంలో రెండు విభిన్నవర్గాలు 'ఒకరికి వ్యతిరేకంగా ఒకడు శాసనాల విషయంలో ఘర్షణ పడుతుంటారు. దానినుంచి శాసన వ్యవస్థ మరింతగా పటిష్టం అవుతూ వుంటుంది మొదట కొందరు పరిపాలకులు అందరికీ వర్తించే అతీతమైన స్థానంలో కాముండాలని ప్రయత్నించారు అంటే శాసనాధిపత్యానికి మారుగా దౌర్జన్యయుతమైన స్వియాధిపత్యాన్నే వారు కాంక్షిస్తున్నారన్న మాట దానికితోడు సమాజంలోని దళితులైన సభ్యులు తమ అధికారాలను పెంపొందించుకోవాలని శాసనాలు గుర్తించిన మార్గాలలోనే మార్పులు కొనిరావాలని ప్రయత్నిస్తారు. న్యాయ విషయంలోఉన్న అసమానతలనుంచి తమను వెలకొల్పుకోవటం చ్యారానే యుద్ధాలను నిశ్చితంగా నివారించడం సాధ్యపడుతుంది. అత్యున్నత అధికారం తోకూడిన వ్యవస్థను నెలకొల్పుకోవడం దానికవసరమైన బలాన్ని సమకూర్చుకోవడం అనే రెండూ పైలక్ష్య సాధన కవసరం. ఈ రెంటిలో ఏ ఒకటి కొరవడినా రెండోది నిష్ఫల మవుతుంది నానా జాతి సమితిని ఈ రకపు అధికార వ్యవస్థగా ఉద్దేశించడం జరిగింది. కాని ఆ రెండో లక్ష్యాన్ని మాత్రం దానికి కల్పించడం జరుగలేదు. వ్యాజాతి సమితికి స్వీయాధికారం లేదు. దానిలో సభ్యత్వంగల వేరు వేరు రాజ్యాలు తమకైతాముగా దత్తంచేసినప్పుడే దానిని పొంద కలుగుతారు ప్రస్తుతాని కటువంటి అవకాశమేమీ గోచరించటంలేదు ఇదివరలో ఎన్నడో ఇంతకారి ఎత్తున జరుగని సాహసోపేతమైన యత్నమనే విషయాన్ని గుర్తించటం జరుగని పక్షంలోనా నానాజాతి సమితి కేవలం అర్థరహితం. కేవలం బలంపై ఆధార పడివుండే అధికారాన్ని మానసికమైన కోన్ని ఉదాత్త ఆదర్శాలతో కూడిన దృక్పథ ప్రాతిపదికపై నెలకొల్పాలని ప్రయత్నించడం జరిగింది. దౌర్జన్యశక్తి నిర్బంధంవల్ల ఉద్యోగాను బంధాలవల్ల సమాజం వంఘటితమవుతుందని మనం విన్నాము ఈ రెంటిలో ఒకటి లేని పక్షంలో సమాజం ఆ రెండోదానివలే బహుశాసంఘటితంగా ఉండవచ్చు సభ్యులందరికీసర్వసామాన్యమైన ఆందోళనకర విషయాలలో పరిష్కార పథానకు దోహదమివ్వనిదే ఈ ఆదర్శాలకు ఏ మాత్రం విలువ ఉండదు. అటువంటి పరిస్థితిలో అవి ఎంతవరకు బలవత్తరంగా రూపొందగలవనే ప్రశ్న ఉత్పన్నమవుతుంది. అవి కొంతవరకు ప్రయోజనకరమేనని చరిత్ర చాటి చెబుతున్నది, ఇరుగు పొరుగు అనాగరిక దేశ ప్రజలకన్నా తాము అధికులమనే భావనలో నెలకొన్నది. తమ సామ్రాజ్యాలను విస్తరింప జేయాలనే ధ్రేంచి రాజులు దురాశ, ఫ్రాంచుదేశం శాంతియుతంగా సంఘటితమై సంపన్నం కావటానికి తోడ్పడింది. ఇది పరుద్ధంగా కనుపించినప్పటికీ యుద్ధాలు కూడా శాశ్వత శాంతితో కూడిన అధికార కేంద్రీకృతమైన బలవత్తర ప్రభుత్వాలు ఏర్పడి అ మీదట యుద్ధాలకు అవకాశం లేని విస్తృత రాజ్యాలు నెలకొనటానికి ఒక రకమైన మార్గమని ఒప్పుకోక తప్పదు. అయినప్పటికీ ప్రయోజనాన్ని సాధించటంలో ఈ మార్గంలో పైఫలితం తప్పదు. క్షేత్రయాత్రలవల్ల కలిగే ఫలితాలు స్వల్పకాలం మాత్రమే నిలువ కలుగుతాయి. కొత్తగా నెలకొల్పిన విస్తృత రాజ్యాలలోని విభాగాలు తిరిగి విచ్ఛిన్న మవుతాయి. దానికి కారణం యీ వేరువేరు ప్రాంతాలన్నీ కేవలం పౌరస్త్య ప్రయోగంవల్ల నే విలీనం కావడమే. ఇంతవరకూ క్షేత్రయాత్రలవల్ల కల్గిన సంలీనాలు చాలా వరకూ వాడిక్షమనవని చెప్పవలసి ఉంటుంది. అలాసంఘటితమైన ప్రాంతాలన్నీ ఎప్పటికప్పుడు దౌర్జన్యయుక్తాలలోనే పరిష్కారాలకై ఆక్రోశిస్తూ ఉండటం జరిగింది యథాస్థితి వంతో కూడిన యీ రకపు ప్రయత్నాలన్నీ పరిమిత విస్తృతమైన పాక్ష యుద్ధాలను మారుగా అనంతమైన స్వల్ప యుద్ధాలకే దారి తీశాయనే చెప్పవచ్చు సమకాలిక చరిత్రను పరిశీలించినప్పటికీ కూడా ఇదే నిష్కర్షయానికి లాకతప్పదు. విభిన్న ప్రయోజనాల మధ్య నెలకొనే అన్ని రకాల సంఘర్షణల విషయంతోకూడా తీవ్ర చర్చ హక్కులతో కూడిన ఒక కేంద్రాధికారాన్ని మానవజాతి యావత్తు సంఘటి నవల్ల పేర్కొనితమైన అఖండ గిరిపురాజ్య ఆదర్శం గిరులలో అంతరంగిక యుద్ధాలను నివారించ గలిగినంత బలవత్తరంగా వున్నదని ఉదాహరణంగా పేర్కొనవచ్చు కాని గిరికు జాతిలోని వివిధ ప్రాంతాలమధ్య యుద్ధాలు కొనసాగిన విషయం ఏదో ఒకనగరం లేక కొన్ని నగరాల సమూహ్యతకు ప్రత్యర్థులకన్నా తమచే పైచేయిగా వుండాలనే ప్రయత్నాలలో తమందరికే శత్రువైన పరిష్కర్తలతో నేతులు కలపటాన్ని గాని నివారించ గలిగినంత బలవత్తరమైన భావంగా యిది యభివాంచలేక పోయిందని చెప్పవచ్చు. అదేవిధంగా క్రైస్తవులందరూ ఒకటేనన్న భావన శక్తివంతమైనదైనప్పటికీ కూడా పైరియజాన్స్ యుగంలో క్రైస్తవ రాజ్యాలు తమ పరస్పర యుద్ధాలలో ముస్లిం సుల్తానుల సాయాన్ని కోరటాన్ని నివారించలేక పోయింది. ఆ రకంగా అందరికి సంఘటితం చేయగల శక్తిలో కూడి సభావన నేడు కూడా లేదు, నేడు దేశాలకు ఉద్యోగం కలిగిస్తున్న జాతీయ ఆదర్శాలు అవి పరస్పర విరుద్ధమైన దిశలలో వ్యవహరించటం వల్ల ప్రస్తుతాన్న యుద్ధాలు నిష్ఫలం కిమ్మనిస్తు విభాగాలు విస్తృతాన్నిస్తూ అనివార్యాన్ని పొందటం జరిగే వరకు యుద్ధాలను స్వస్తి చెప్పటం సాధ్యం కాదని ప్రవచించాలని కొందరు యత్నిస్తున్నారు. కాని నేడా ధ్యేయం ఎంతో దూరస్థమైనది. దాన్ని సాధించటం ఎంతో విప్రమైన అంతర్యుద్ధాల ద్వారా తప్ప సంభవం కాక పోవచ్చు. అదేవిధంగా పశుబలం స్థానంలో ఆదర్శాల బలాన్ని నెలకొల్పాలని

(మిగతా 4వ పేజీలో)

అనువాదం:
డి. శ్రీనివాసశాస్త్రి

అమెరికన్ మహాకవి కార్ల్ శాండ్‌బర్గ్‌తో అధ్యక్షుడు కెన్నెడీ ఇష్టాగోష్ఠి సంభాషన, జరుపుతున్న దృశ్యం.

వసంతా గమనంతో లండన్ నగరంలో థేమ్స్ నదీతీరంలోని నాడలలో లేజిగుళ్ళతో, మొగ్గలతో పునరుజ్జీవం పొంది ప్రకృతి కాంతులను వెదజల్లుతున్న మనోహర దృశ్యం.

భారతీయ సంప్రదాయాలు, పరిణామం

రోజులుమారుతూఉన్నకొద్దీ మానవుల దైనందినిక జీవిత దృక్పథాలు ఆయా పరిస్థితులకు అనుగుణంగా మారుతూఉన్నాయి. రోజులు కాలమనే చక్రానికి రేఖలులాంటివి. అటువంటి కాలచక్రం గిరగిర తిరుగుతూఉంటే మానవుల పరిస్థితులుకూడ వాటికి అనుగుణ్యంగా మారుతూఉంటాయి. ఈ నవనాగరికత సమాజం. వేషభాషల్లో మాటల్లో, ముచ్చట్లల్లో, సంస్కృతిలో సంప్రదాయాల్లో వరి వరి విధాలా వైవిధ్యమైనదైంది. కాని అవి చెడు విధంగానైనా కానివ్వండి-మంచివిధంగానైనా కానివ్వండి అదునిక కాలానుగుణ్యానికి ప్రాచీన కాలానుగుణ్యానికి అ కాశానికి-భూమికి గల వ్యత్యాసం ఏర్పడింది. కొందరు ఈవిధంగా పుక్కుడిపురాణాలుఎత్తుతూ ఉంటారు. "పోకస్ మానదు దేహమే విధమునన్ బోషించి రక్షించవన్" అని కాని మానవులే కాదు. ప్రతి ప్రాణికోటి ప్రపంచంలో పుట్టి చావడం అనేది ప్రకృతి పైవరిత్యం. ఆయాకాలాల్లో, ఆయావ్యక్తులు తమతమ విద్యుక్త ధర్మాన్ని ఏవిధంగా నెరవేర్చారో-నెరవేర్చగలుగుతారో అనేదే-సమస్యగాని. కాళ్ళ స్థితిగతులు చావుబతుకులతో నిమిత్తంలేదు. బుద్ధుడు జీవించి మానవ జీవిత లక్ష్యానికి చక్కటి వెలుగుబాటను చూపెట్టగలిగాడు. అశోకమహారాజు మానవులకు అతీతమైన సహకారాన్ని చేయాలని రోడ్లకు ఇరువైపు చల్లటి నీడకై చెట్లు, దప్పికదీరడానికి, దాహానికి నూతులు త్రవ్వించగలిగాడు. అహింస పరమోధర్మహః అని వెలిగెత్తి చాటాడు. శివిచక్రవర్తి ధర్మసంస్థాపనచేశాడు. ఇకపోతే నవినయుగపు దుష్టులు రామకృష్ణపరమహంస, వివేకానందుడు-హిందూ సూత్రస్మృతి వధాలకు మరోసారి వెలుగుబాటను చూపించగలగారు. శ్రీమంతుల భోగాలలవను కతిచదృష్టిని నివారించి-జానిపదీ తాన్ని నిర్మూలంచేయడానికి తోడ్పడ్డాడు- అహింసాలింకన్ నూతనవిధి పంథాల్లో అత్యుత్తమమైన మార్పును తేగలిగాడు జేమ్సువాట్, భారతదాస్య విముక్తికోడ్పడి, జానివసంకళ్ళను విడనాడాడు-యుగపురుషుడు, జాతిపిత, మహాత్మాగాంధి. అందువల్లనే వాళ్ళ జీవితాలు సమాజిక దృక్పథంలో అగ్రతాంబూలాన్ని అందుకున్నాయి. కోటాను కోట్ల ప్రజల్లో ఏ కొద్దిమందో. సమాజానికి ద్విగుణీకృతోత్సాహాన్ని వెలకొల్పుతూ, మానవసేవయే మాధవసేవయని గుర్తించి-చరితార్థులయ్యారు. కొంతమంది త్యాగధనులు - ఏకొద్దిమందో ప్రేమ విపాసులు-మరీ ఏకొద్దిమందో దాసానుదాసులు-చివరకు, మరీ ఎక్కొద్దిమందో భోగలాలసలో ఊగుటుయ్యాలలో ఊగులాడుతూ, తూలుచు కొల్పించుకుంటూ నిద్రలో జాలమంతా వెలిబుచ్చుతారు. చూడండి సమాజం నడవడిక! ఈవిధంగానే ఒకొక్కజీవితం ఒకొకవిధంగా నడుస్తూఉంటుంది. అదే విధంగా కాలం మారినకొద్దీ-చరిత్ర గతించినకొద్దీ-వాళ్ళవాళ్ళ భావాలు దృక్పథాలు మారుతూఉంటాయి.

ఒకసారి పూర్వపు పరిస్థితులను నింపో సహాలోకంచెద్దాం! పూర్వపుమమమ్మలు పొడుక్కుపోవు. లావుకి లావుకలిగి దేహదారిడ్యంగలవారై యున్నారు. కాని ఈ నాడు మానవుల శరీరాలు ఏవిధంగా ఉంటున్నాయో మీకు

రచన
శ్రీమతి
అవ్వారు సుభద్రమ్మ

వారు. కాళ్ళు చేతులు వ్రేళ్ళకు సహజత్వంగా ప్రకృతి ఇచ్చిన గోరింటాకు వ్రాసుకునేవారు. మరి ఈనాడు ముఖానికి ఫేసు పౌడరు వెదాలకు లిపిస్టిక్ వ్రేళ్ళకునైల్ పాలిష్ కాళ్ళకు చెప్పులు పోయి ఎత్తు మడాలగల బూట్లు ఎన్నెన్ని ....

వెనుక ఇల్లు చూచి ఇల్లాలిని చూడమన్నారు. కాని ఈ నాడు ఇల్లాలుని ఆ విధంగా చూడకపోవడమే మంచిదనిపిస్తుంది. మన దేశంలో నాగరికత చెందిన కొన్ని కుటుంబాల స్త్రీలుకూడ ఈనాడు పైనఉదహరించిన అడ్డాలను వెయ్యివిధాలా అనువర్తించగలరన టంలో సందేహంలేదు. హిందూ కుటుంబాల్లో తులసి చెట్టులేని ఇల్లు వ్యర్థమైనదిగా వాటికతో సమానమని పూర్వం ఎంచారు. నిజంగా ఆనాడు ప్రతి ఇంటా తులసి చెట్టు ఉండి ప్రతిరోజూ పూజా పునస్కారాలు చేస్తు ఉండేవారు. కాని మనం ఈనాడు మనం ఈ లక్ష్యాని త్రికరణశుద్ధిగా అలవరచు కుంటున్నామా అనేది ప్రశ్న. తులసి చెట్టుకు దైవికంగా ఎంతో గొప్ప స్థానం ఉందని మనశాస్త్రాలు బోధిస్తున్నాయి మరొక విధంగా తులసి చెట్టు వల్ల ఆరోగ్య రీత్యా చాలా ఉపయోగాలున్నాయి తులసిగాలి తగిలితే మనస్సుకు ఎంతో ఆనందంగా ఉంటుంది. ఏ జబ్బూ లేకుండా ఉంటుంది. తులసితీర్థప్రక్రమంగా సేవిస్తే కుష్ఠువ్యాధి నశిస్తుంది. లోక కల్యాణానికి సృష్టించబడింది తులసి చెట్టు. ఈనాడు ఈతులసి మొక్కలు ఏ గృహంలో ఉన్నాయో ఆలోచించండి. తరుచుగా ఉండచ్చు కాని బాహాటంగా లేవు. ఇందంతా తులసి మహాత్మ్యం అనే చిన్నకావ్యం చదివితే తెలుస్తుంది. తరువాత ఇంటిసొంపును, ఇల్లాలి లక్షణాలను వివరించేది, ముగ్గులు ఈ ముగులవల్ల ఇంటి యొక్క శోభ ఎంతైనా కలిగిస్తుంది. ఆనాడు హిందూ సంప్రదాయం ప్రకారం ముగ్గువేసిన ఇల్లు బొట్టు పెట్టుకున్న ఇల్లాలు ఒకటి అన్నారు. చందనం కుంకుమ కాటుక పువ్వులు స్త్రీకి పరమ ప్రియాలు కాని ఈనాడు కానవస్తున్నాయా? నారచీర కట్టుకుని ఆడపూలు ధరించి దుష్యంత మహారాజును ప్రేమపాశలిలో ముగ్ధుడ్ని చేసిన సహజ సౌందర్యంగల శాకుంతలకు ఈనాటి టాయిలెట్ సెట్‌తో అలంకరించి నైలాన్ చీర కట్టి హాయివిమానంలో వెళ్ళే బదులు స్లైమెత్ కారులో కూర్చోపెడితే సంస్కృతి ఎంత బాగా టంగా వృద్ధి చెందిందో కనబడుతుంది.

గాడిదను కూడ సింగారిస్తే ఇంకెంత బాగుటుందో గ్రహించండి. పాపం ఈ నవనాగరిక ప్రపంచంలో ఇంకా సభ్యతకు అలవాటు పడక పూర్వపద్ధతులనే అనుసరించేది ఒక్క గాడిద మాత్రమే. దానికి కూడ ఈసమాజాన్ని

(మిగతా 4వ పేజీలో)

ప్రస్తుతం అమెరికాలో పర్యటిస్తున్న సుప్రసిద్ధ తమిళ నినిమా నటుడు శివాజీగణేశన్‌కు వెర్జిన్‌లోనివారు అదరాభిమానాలతో స్వాగతమిచ్చినప్పటి దృశ్యం.

గ్రహస్థితి

మేషంలో బుధుడు వృషభంలో రవి బుధవక్రి) మిధునంలో శుక్రుడు కర్కాటంలో రాహువు మకరం శని (వక్రి) తేదువులు కుంభంలో గురువు కుంభ మీన మేష వృషభాలలో చంద్రుడు

మేషం

(అశ్వని, భరణి కృత్తిక)

శక్తికి మించిన భారాలు పైన వడడంవల్ల తీరిక ఉండదు ఒక ప్రక్క పురోభివృద్ధి కనబడుతున్నా మరోప్రక్క అవరోధాలు ఎదుర్కొనవలసి ఉంటుంది. ఆర్థికంగా లోటు కనపడకపోయినా కుటుంబఖర్చులు పెరిగిపోవడంవల్ల కొందరు ఋణం చేయవలసి ఉంటుంది కుటుంబ విషయాలలో విసుగుదలగల్గి నిష్ఠూర్యంగా మాట్లాడుతారు. మీ ఆరోగ్య విషయంలో జాగ్రత్తగా ఉండడం అవసరం. సాధ్యమైనంతవరకు ప్రయాణాలు చేయకండి, స్వల్ప గాయాలు తగిలే సూచనలున్నవి. ఒక పెద్దవిషయంలో పెద్దలతో సంప్రదింపులు జరుపుతారు. అధికారులవల్ల కావలసిన పనులు తృప్తిగా జరుగుతాయి భ్రాతృవర్గానికి ఉపకారాలు చెస్తారు. శుభవార్తలు అందుతాయి. కమీషన్ వేతాలు లభించును. పట్టుదలతో శత్రువులను అణచడానికి ప్రయత్నంచేస్తారు పిల్లల మీద అగ్రహరడతారు వస్తే హితులకు ఇచ్చిన వస్తువు తిరిగి మీచేతికి రాదు జాగ్రత్తగా నిర్వహించండి. దేవతా కార్యాలలో పాల్గొంటారు. వృత్తి వ్యాపారాలలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తారు ఉద్యోగులలో అధికారుల మనసు కనిపెట్టి నడుచుకోవాలి. వారి ప్రారంభంలో వినోదకాలక్షేపం చేస్తారు.

వృషభం

(కృత్తిక 2,3,4 రోహిణి, మృగశిర 1,2)

గౌరవ మర్యాదలు పెరుగుతాయి సంఘకార్యాలలో పాల్గొంటారు గొప్పవారి స్నేహం చేస్తారు. మీ వాక్చాతుర్యం అందరిని సంతోషపరుస్తుంది. కొన్ని సందర్భాలలో అతిగా పోవడంవల్ల కొందరి తోను నష్టాపాలు రావచ్చు. ఒకరిమీద ఆధారపడకుండా మీవమీద నమ్మకంతో మసలుకుంటారు. నూతన వ్యక్తులతో వ్యవహరించేటప్పుడు వారి అంతర్యాలు గ్రహించి దగ్గర చేర్చండి. స్త్రీలతో కుల సౌజన్యాలు వచ్చును కుటుంబంలో సంతోషకార్యాలు జరుగుతాయి. ఉష్ణాధిక్యంవల్ల స్వల్ప అనారోగ్యం చేయు సూచనలున్నవి. స్థిరాస్తికి సంబంధించి అగ్రిమెంట్లు, వాత కోతలకు అడ్డంకులు కన్పించును. కాని మీ సమతోచిత సామర్థ్యంతో పూర్తిచేయ కల్గుతారు. బంధువులవల్ల ఖర్చులు పెరుగుతాయి. ఆదాయం వృద్ధిగా ఉంటుంది. వస్త్రవాహనాలు కొంటారు. పితృవర్గ బంధువులతో కుండ ఆదరణ కల్గించే వారలు విరుగుతుంది. దేవతాదర్శన ప్రాప్తికల్గుతుంది. పాడిపంటలు తృప్తిగా ఉంటుంది. శుభవార్తలు అందుతాయి. కమీషన్ వేతాలు లభించును. పట్టుదలతో శత్రువులను అణచడానికి ప్రయత్నంచేస్తారు పిల్లల మీద అగ్రహరడతారు వస్తే హితులకు ఇచ్చిన వస్తువు తిరిగి మీచేతికి రాదు జాగ్రత్తగా నిర్వహించండి. దేవతా కార్యాలలో పాల్గొంటారు. వృత్తి వ్యాపారాలలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తారు ఉద్యోగులలో అధికారుల మనసు కనిపెట్టి నడుచుకోవాలి. వారి ప్రారంభంలో వినోదకాలక్షేపం చేస్తారు.

మిథునం

(మృగశిర 3 4 ఆరుద్ర, పునర్వసు 1, 2 3)

మీకు యోగదాయకమైన కాలం కాని కొన్ని కారణాంతరాలచేత మనసుకు దైర్యముండదు మిమ్మల్ని గురించి కొందరు దుష్ప్రచారం చేస్తారు అటువంటి వార్తలకు ప్రాధాన్యత ఇవ్వకండి, విసుగుదలచెందకుండా కార్యాలపట్ల శ్రద్ధవహించండి సంతాన విద్యాభివృద్ధులను గురించి ఆలోచనలుచేస్తారు. ఒక ముఖ్యమైన వార్తకొరకు ఎదురుచూస్తూ ఉంటారు. మీ పనులలో ప్రజ్ఞా విశేషాన్ని అధికారులు మెచ్చుకుంటారు బంధువుల శుభకార్యాలలో పాల్గొంటారు ఆదాయం తృప్తికరంగా ఉంటుంది ఖర్చులు పెరుగుతాయి. ఒక ప్రక్క మిమ్మల్ని నిందిస్తూ ఇంకోప్రక్క మీసహాయాన్ని పొందే వ్యక్తులుంటారు. కోర్టుకచేరీ వ్యవహారాలు అనుకూలించును సాహిత్యవ్యవసాయ శ్రమ చక్కగా సాగుతుంది. కాంట్రాక్టు పనులు చురుకుగా సాగుతాయి అధికారులను చేతిలో పేటుకుందుకు రహస్యపు ఖర్చులు చేస్తారు. ఉదారతవల్ల నష్టపడతారు. ప్రయాణాలు చేయలేరు స్థిరాస్తికి సంబంధించిన ఖర్చులు పెరుగుతాయి గురువులవంటి పెద్దల దర్శనం చేస్తారు ఆరోగ్యం బాగుంటుంది. నౌకర్లను నమ్మకండి. వృత్తివ్యాపారాలు గౌరవంగా సాగిపోతాయి ఉద్యోగంలో లోటుపాటులుండవు 30, 31 లలో కార్య జయం పొందుతారు.

కర్కాటకం

(పునర్వసు 4 పుష్యమి ఆశ్లేష)

మీ బుద్ధిబలంలో ఎటువంటి సమస్యలనైన చక్కచేసుకుంటారు ఉపకారాలకు మనసు పరుగెత్తుతుంది మీతో వ్యతిరేకించే వ్యక్తులనుకూడా మీ మార్గానికి తిప్పుకుంటారు కొందరు మీ మంచి తనాన్ని విపరీత అర్థాలుతీసి నిందలు ఆపాదిస్తారు దైవబలం ఉన్నందున మీకు గౌరవం దక్కుతుంది గొప్పవారి ఆదరాభిమానాలు సంపాదిస్తారు సంఘకార్యాలలో పాల్గొంటారు మిత్రుల శుభకార్యాలలో పాల్గొంటారు ఆదాయం తృప్తిగా ఉంటుంది స్వంత ఖర్చులు పెరుగుతాయి మీరు అయిటి వ్యవహారాలయందున్న శ్రద్ధ కుటుంబ విషయాలలో చూపనవలసి [illegible] నిందలు వచ్చును. గతంలో [illegible] కల్గుతుంది. ఆదాయం

ఈవారం గ్రహబలం

27-5-1962 మొదలు 2-6-1962 వరకు

మెంటుకు సంబంధించిన ఆఫీసుపనులు పూర్తి అవుతాయి. కవర్లు, కదపాలు వ్రాయడం, రిజిస్ట్రేషన్లు పూర్తి అవుతాయి. స్థిరాస్తికి సంబంధించిన పనులకు ఖర్చులు పెరుగుతాయి పాడిపంటలు, అభివృద్ధిగా ఉండును రచయితలకు, లలితకళలయందు సంబంధం కలవారికి వారి ఆశయములు పూర్తిఅయేకాలము ఆరోగ్యాలు బాగుంటాయి. కమీషన్, స్పెక్యులేషన్ వేతాలు లాభించును. వృత్తి వ్యాపారాలలో మాక్కువ ఫలిస్తుంది. ఉద్యోగంలో ఉత్సాహం పెరుగుతుంది.

సింహం

(మఘ, పుబ్బ ఉత్తర)

ప్రతి విషయంలోనూ ఏవో నూతన సమస్యలు ఎదురౌతూ ఉంటాయి ఒక్కటి సవరించుకు బయటపడ్డానవే సంతోషముండదు, మరొక పని సిద్ధంగా కనిపెట్టుకుని ఉంటుంది అప్పుడప్పుడు ఆందోళనకల్గుతూ ఉంటుంది ఎన్ని ఇబ్బందులువచ్చినా పనులుజరుగుతాయి. ఆప్తుల వియోగం సంప్రాప్తి ఉంటుంది. దూర బంధువులను డి శుభవార్తలు వచ్చును ప్రయాణాలుసాగవు త్రిప్పట ఎక్కువగా ఉంటుంది. ఆదాయంలో పెరుగుదల కనపడుతుంది. అధికారులను పెద్దలను సంతోషపరచడానికి విశేషంగా డబ్బు ఖర్చు అవుతుంది పిల్లల విద్యాభివృద్ధులు సంతోషం కల్గించును అగ్రిమెంట్లు వ్రాతకోతలు పూర్తిఅవుతాయి. వైద్యవృత్తియందు సంబంధం కలవారికి తీరిక ఉండదు మాతశ పరిచయాలు చేస్తారు పుణ్య శుభకార్యాలలో పాల్గొంటారు భాగస్తులతో సంప్రదింపులు జరుపుతారు. కంపెనివాటాలు అమ్మడం కొనడం లాభిస్తుంది ఆరోగ్యం బాగుంటుంది. కుటుంబ వాతావరణ ప్రశాంతంగా ఉంటుంది. పాడిపంటలు అభివృద్ధిగా ఉండును. వృత్తి వ్యాపారాలు ప్రోత్సాహంగా ఉండును, ఉద్యోగంలో మీ ప్రయత్నాలు కలసివచ్చును 1,2 తేదులలో గౌరవం పొందుతారు.

కన్య

(ఉత్తర 2 3.4. హస్తచిత్త 1,2)

మీవల్ల పనులు నెరవేర్చుకోడానికి కొందరు ముఖస్తుతిచేస్తూ ఉంటారు. అందరి మెప్పుపొందడానికి మిమ్మల్ని మీరు మరచి ఉత్సాహంతో ఉపకారాలు చేస్తారు. చివరికి మీవల్ల లాభాలు పొందినవారే మిమ్మల్ని నిందిస్తారు. ఆదాయం చేతికివస్తుంది. దండగ ఖర్చులు ఎక్కువగా చెస్తారు. కొన్ని సందర్భాలలో ఋణంకూడా చేయవలసివస్తుంది. అధికారుల ఆదరాభిమానాలు ఉంటాయి. గృహములు మార్పుప్రయత్నాలు చెస్తారు. కుటుంబంలో ఆరోగ్యాలు బాగుంటాయి.పిల్లలను గురించిన అభివృద్ధి ఆలోచనలు చేస్తారు. ప్రయాణాలు తగ్గించాలి. బాగస్తులతో మీరు వింతగా రాజీగా పోదామన్నా ఏవో పేచీలుతెచ్చి అభిప్రాయ భేదాలు కల్గించి మిమ్మల్ని ఉద్రేక పరుస్తారు. దూరబంధువులనుండి ఆనందప్రద కల్గించే వార్తలువింటారు. కోర్టు వ్యవహారాలలో తొందరపాటు చూపవద్దు. కొద్ది కాలంలో అనుకూల వాతావరణ కల్గుతుంది. విద్యార్థులు శుభవార్తలకొరకు ఎదురుచూస్తూ ఉంటారు. పాడిపంటలు అసంతృప్తి కల్గించును. వృత్తి వ్యాపారాలు మామూలుగా సాగిపోతాయి ఉద్యోగంలో అనుకూల వాతావరణ కల్గుతుంది.

తుల

(చిత్త 3,4 స్వాతి, విశాఖ 1,2 3)

మీరు ఉత్సవం చూపే కొద్ది పనులు చెనక్కి పోతాయి. జీవిత ఆశయం ఒకటి, ప్రస్తుతం జరిగేది వేరొకటిగా ఉండవల్ల మనసుకు సంతోషం ఉండదు ఒక్కక్కప్పుడు విసుగుదల కల్గి జీవితం ఇంతేనా అనిపిస్తుంది. ఆలోచనలు పెంచుకోడం వల్ల గర్భ కోశంలో అజీర్ణం వంటి సమస్య చేయవచ్చు. మీ ప్రజ్ఞా విశేషాల వల్ల పదిమందికి ఉపకారాలు చేస్తారు. స్వప్రయోజనం పూజ్యంగా కనబడుతుంది. కుటుంబంలో వారు కూడా మీరు పైకి రావడం లేదని ఎత్తి పొడుస్తూ ఉంటారు. ఆదాయం అభివృద్ధి ఆలోచనలు చేస్తారు బయట నుంచి రావలసిన బాకీలకు శ్రమపడవలసి ఉంటుంది అనుకున్న ప్రకారం పైకాలు చేతికందవు మీరు ఇతరులకు ఇవ్వవలసిన వడ్డులకు వత్తిడి కల్గుతుంది. గౌరవానికి భంగం రాకుండా డాబాలు కొనాలి గడుపుతారు. వారు మధ్యలో ముఖ్యమైన పనులు నెరవేరడంవల్ల కొంత ధైర్యం కల్గుతుంది కాంట్రాక్టులు అగ్రిమెంట్లకు గ్రహబలం బాగులేదు. వృత్తి వ్యాపారాలలో పెట్టుబడులు చాలక మంద కొడిగా నడుచును ఉద్యోగులలో శ్రమకు తగిన ఫలితం పొందలేరు.

వృశ్చికం

(విశాఖ 4, అనూరాధ, జ్యేష్ఠ)

మీకు మంచి చెడ్డలు తెలియవు. ఎదటి వారు ఒక చిన్న మాట అన్నా ఉడుకుబోతు వైఖరి తగువులు వస్తాయి నౌకర్లపట్ల జాగ్రత్తగా ఉండండి కొందరిని మార్చవలసి ఉంటుంది. తొందరపడి అనుభవం లేని పనులలో దిగడం మంచిదికాదు. కోర్టు వ్యవహారాలు [illegible] నిందలు వచ్చును. గతంలో [illegible] కల్గుతుంది. ఆదాయం

భారతీయ సంప్రదాయాలు

(తరువాయి)

చూచి సింగారించుకోవాలని ఎంతో కుతూహలం ఉత్సుకత కలుగుతోందిట ఇటీవల పత్రికలో మనం ఒక విషయాన్ని చదివాం ఎమిటంటె శాఖాహారానికి చెందిన కోతులుకూడ మాంసాహారానికి అలవాటు బడాయని. భిన్న భిన్న రుచులు గల మానవుల అభిరుచులకు తగ్గట్లు కోతులకు కూడ భిన్న భిన్న రుచులు చవి చూడాలని ఆపేక్ష కలిగిందో కాబోలు. దీనివల్ల సంస్కృతి వివిధంగా కాలక్రమేణా ఒడుదుడుకులతో వస్తూందో గ్రహించవచ్చు మానవుని విజ్ఞానం నారికగత పెరిగిన కొద్దీ మత సంస్కారం నశించిపోయి నిత్య జీవితావసరాలకు మించి అతీతమైన భావాలు రగుల్కొంటున్నాయి పరంపరంగా వస్తున్న విస్తృతమైనభావాలను నశింపచేయడానికి ఆధునికంగా ఏర్పడిన కొన్ని పరిణితులకు గురి కావలిసివస్తుంది. సంఘంలో ఆనాటికి ఈనాటికి భక్తి భావం వైయుక్తిక ఆరాధన నశించిపోయాయి సతీ అనుసూయ, సావిత్రి సీత దమయంతి యొక్క పాతివ్రత్య వృత్తాంతాలు చరిత్ర భూగర్భంలో చేస్తారు ఒక విధంగా అది ఒకందుకు మంచిదే ఎందుకంటే మీరు ఎవరి ప్రకృతి ఎటువంటిదో తెలుసుకుని మీ జాగ్రత్తలో మీ రుంటారు సంతానంవల్ల సంతోషం పొందుతారు శుభవార్త లందుతాయి నూతన పరిచయాలు చేస్తారు గవర్నమెంటు అధికారులవల్ల పెర్మిట్లు ఇతర ఉపకారాలు పొందుతారు నూతన కాంట్రాక్టు పనులు సంపాదించుకుంటారు. కావలసిన బిల్లులు వగైరాలు పూర్తి చేయించు కుంటారు సంఘంలో గౌరవం పొందుతారు; ఆదాయం పెరుగుతుంది ఖర్చులు పెరిగినా చిక్కువడవలసిన పని ఉండదు. పాడిపంటలు అభివృద్ధిగా ఉండును. వృత్తి వ్యాపారాలు సంతోషంగా గడిచి పోతాయి. ఉద్యోగంలో నూతన అవకాశాలు కన్పించును

మీనం

(పూర్వాభాద్ర 4 ఉత్తరాభాద్ర రేవతి)

ఒకప్రక్క పనులు చురుకుగా జరుగుతున్నా మరో ప్రక మీరు ఎదురు చూడని ఇబ్బందులు వచ్చి పడుతూ ఉంటాయి. దైవ కృపవల్ల దేనిని లక్ష్యక చేయకుండా గమ్యస్థానం చేరుకుంటారు మీతో తిరిగే మనుష్యులు కొందరు అసుకూలురు కొందరు వ్యతిరేకులు ఉంటారు. మీ శక్తిని పరీక్షించడానికి కొందరు వాగ్వాదాలలోకి దింపడానికి ప్రయత్నిస్తారు. ఆదాయం కంటే ఖర్చులు ఎక్కువగా ఉంటాయి. బంధుమిత్రుల రాకపోకవల్ల ఖర్చులు పెరుగుతాయి ఆరోగ్య విషయంలో శ్రద్ధ వహించండి. మీ దూరదృష్టి మిమ్మల్ని కాపాడుతుంది. పెట్టుబడులు పెంచడానికి ఋణాలు చేస్తారు. కాలకీయాలలో గౌరవం పొందుతారు. అధికారులతో స్నేహం మీకు లాభదాయకంగా ఉంటుంది విద్యా వ్యాసంగాలలో అనుకూలత ఉంటాయి. బాబులు వ్రాయడంవల్ల ప్రయాణావసరాలు తప్పిపోతాయి. పాడిపంటలు అభివృద్ధిగా ఉండును. ఆధ్యాత్మిక చింతన పెరుగుతుంది. వృత్తి వ్యాపారాలలో నూతన ప్రయత్నాలు చేస్తారు ఉద్యోగంలో అనుమానాలు కల్గుతూ ఉంటాయి.

మీ ప్రశ్నకు జవాబు

వై. ల నారాయణ (దూదిగాం) యీ సంవత్సరం వివాహ సూచనలున్నవి

జె. శం. రావు (గద్వాల) రెండవక్లాసు వచ్చును.

జే. ఈ. రావు (గద్వాల) మీరు జయముపొందుతారు. తృప్తి ఉంటుంది

డ. శ్రీ వాసులు (సాహారీ) కొంత శ్రమమీద కృషి ఫలిస్తుంది.

అ వెం. కృ. మూర్తి (హైదరాబాదు) ప్రస్తుతం ఉంటుంది వచ్చే సం॥రం నుంచి ఉద్యోగం దొరుకుతుంది.

సం. రామయ్య (గుడిపాడ) హైకోర్టులో మీకు జయం కల్గుతుంది.

అ నారాయణ (మైలారుగుడ) ప్రమోషన్ కు ఇంకా కొంతకాలం పట్టుచు.

సా. శ్రీనివాస (కచాడిగూడ) మీ 19 వ వయసులో పర్మనెంటు అవుతుంది

చే ప్ర రావు (ముషీరాబాదు) మీకు ముందుముందు గొప్ప అభివృద్ధి కల్గును. అన్యదేశపు ప్రయినింగు సూచనలున్నవి

నరసింహారెడ్డి (విశ్రీచెప్పాలు) కుటుంబవిషయాలలో మీరు జోక్యం కలుగచేసుకోకుండా ఉంటే వ్యవహారాలు నక్కబడును మనస్పర్థలు కల్గుతే ఆరోగ్యం బాగుపడుతుంది ఈ సంవత్సరం ప్రమోషన్ అభించును

మీ ప్రశ్న

మా దైవజ్ఞులను మీ భవిష్యత్తు గురించిన ఒక ప్రశ్నకు జవాబు ఇచ్చుటకు ఏర్పాటు చేసినాము. ఈ క్రింది వివరములతో ఈ కూపను పంపినంతట జవాబుకు ఎదురు చూడవచ్చును.

పూర్తి పేరు ....
ప్రశ్న ....
పుట్టినస్థలము పేరు ....
సమయము ....
పుట్టిన తేది ....
నివాసము [illegible]

చిత్రభూమి

భారతనారి మహోదాత్తతకు మరో నివాళి "ఆరతి"

కొన్ని కొన్ని అనింతగా అనుభవంలోకి వచ్చినా విసుగు అనేది కలగనే కలగదు. ఇంకా వాటిపై మోజు తీరదు. భారతనారి చిత్రిత ఆలాంటిదే. రమాయణ మహా భారతాల మంచి నేటి వరకు మనదేశ సాహిత్యంలో అధిక భాగం భారతనారి నిస్తుతించటానికి వినియోగ పడ్డదనే విషయం లోకవిదితమే. ఇకమనవని మాలు సరేసరి నాకుజ్ఞానపకం ఉన్నంత వరకు భారతీయ మహిళలోని త్యాగా దర్యాలు సేవాని రతిని ప్రస్తుతించని సినిమా ఇంత వరకూ రాలేదనే చెప్పగలను. 'ఆరతి' కూడా ఈ తోవకు చెందినదే. చదువుకున్నంత మాత్రాన అహంకారంతో మిడిసి పడవలసిన అగత్యం లేదని, సంసారాలు చక్కదిద్దుకొంటూ తాము కొంత కష్టపడవలసినప్పటికీ తమచుట్టూ ఉన్న వారందరినీ సుఖపెట్టవచ్చునని "ఆరతి" మరోసారి రుజువుచేస్తుంది.

కథానాయిక ఆరతి (మీనాకుమారి) డాక్టరు పట్టాన్ని పొందింది. విదేశాలలో శిక్షణపొంది ఆపారంగా ధనాన్ని ఆర్జించేవకాశం కలిగి ఉన్నవుడు ప్రకాశ్ (అశోక్ కుమార్) సిద్ధంగా ఉండగా కాదని తోసిపుచ్చి పేదవాడైన సంఘసేవకుడు కవి అయిన దీపక్ ను (ప్రదీప్ కుమార్) నుపెళ్ళాడింది దీప్ ఇల్లు ఒకసముద్రం లాంటిది ముసలితండ్రి మతి తప్పిన చెల్లెలు. సోముడైన అన్న గయ్యాళిఓదిన చిలిపి చిలింద్రాల్లాంటి పిల్లలు ఉన్న దీపక్ ఇంట ప్రవేశించి వారందరినీ సుఖపెట్టాలని ప్రయత్నిస్తుంది. కాని ఆరతి తనను నిరాకరించిందన్న కక్షతో వగబూనిన ప్రకాశ్ ప్రతివారిని ద్వేషించే ప్రవృత్తి కలదీపక్ పడిన చర్యలవల్ల దీపక్ భార్యమనం కించి, అందరూ ఎంతగా వారించినా వినక ఇంటినుంచి వెళ్ళగొడతాడు. ఆరతి పుట్టింటికి వెడుతుంది. ఇంతలో దీపక్ కారుప్రమాదంలో గాయపడ్డాడు ఆపరేషన్ చేయగలవాడు ప్రకాశ్ ఒక్కడే. ఆరతి ప్రాదేయపడి వేడుకొంటుంది. కాను కోరిన ప్రతిఫలమిస్తానని వాగ్దానం చెసినమీదటనే దీపక్ కు ప్రకాశ్ ఆపరేషన్ చేశాడు. దీపక్ ప్రాణాలు దక్కినవి. కాని తనకు ప్రతిఫలంగా ఆరతిని కోరాడు ప్రకాశ్ ఆరతి విషమింగి శీలాన్ని కాపాడుకోలేకుంది. ప్రకాశ్ తనబుద్ధిమార్చుకొని వెళ్లిపోతాడు.

కథలోని ప్రధానాంశం పాతదే అయినా పంపనల సృష్టిలో పాత్రపోషణలో కొత్తదనం ఉంది. అశోక్ కుమార్ మీనాకుమారి శశికళ, నటన అత్యుత్తమ స్థాయిలో ఉన్నది. రోషన్ సంగీతం మజ్రూసుల్తాన్ పురిగీయలు చిత్రానికి వన్నె తెచ్చినాయి. అన్నిటికంటె ముఖ్యం. అతి సామాన్యమైన ఇతివృత్తంతో ఉత్తమ చిత్రాన్ని సృష్టించిన దర్శకుడు ఫణి మజుందార్. నిర్మాతలు అభినందనీయులు. ఈ చిత్రం ప్రజాదరణ పొందగలదని నిస్సంశయంగా చెప్పవచ్చు.

సారథిస్టూడియోస్ 'ఆత్మబంధువు'

చంచలమైన లక్ష్మీ కటాక్షంతో బళ్లు ఓడలౌతాయి. ఓడలు బళ్ళౌతాయి. బ్రతికి చిత్రిస్తా వాళ్లదేభాగ్య. ఐశ్వర్యం పోతే ఆఖరికి కన్నబిడ్డలకైనా అపేక్షలు పోతాయి. డాబుగా బ్రతకాలని పిల్లలు, పున్నంతలో పొదుపుగా బ్రతకాలని పెద్దలు.

ఈ అంతర్యుద్ధంలో బంధువు కాని వాళ్లు ఆత్మీయులవుతారు. ఈ ఆత్మబంధువుకు కాకనవరో, తన వారెవరో తెలియదు. తనను నమ్మి, తాను నమ్ముకున్న వారికోసం ఆత్మత్యాగం చేస్తాడు తనను అవమానించిన వారిని చిరునవ్వుతో క్షమిస్తాడు ఎంతటికాల కూటమైనా కడుపులో దాచుకొని, కన్నీళ్లు కంటక్రుక్కుకొని భర్త శాంతిసౌఖ్యాల కోసం పాటుపడే సహనశీల ఆత్మబంధువు భార్య.

అయినవారంతా నిర్దయులై అవతలికి గెంటివేస్తే ముక్కు మొగం ఎరుగని అపరిచితవ్యక్తి ఆదరణలో ఆదుకొని ఆదరించి,నిలువనీడిచ్చి, ఉద్యోగం కూడా ఇప్పించిన అవ్యాజబంధువుడు. బహుముఖప్రజ్ఞ ప్రపంచంలో ఆదర్శవాదులు, అవకాశవాదులు, ఇంటిదొంగలు, ఎందరో వ్యక్తులు, ఎన్నో ప్రవృత్తులు ఇదే జీవితం. శ్రీ సారథి స్టూడియోస్ వారు నిర్మించిన సాంఘిక చిత్రం "ఆత్మబంధువు"కు ఇతిహాసం.

చితికిపోయిన శ్రీమంతుడుగా రంగారావు. ఆత్మబంధువుగా రామారావు. ఆవిత్ జాంధవుడుగా రేలంగి, సహనశీలమైన ఆత్మబంధువు భార్యగా సావిత్రి. అదర్శ మాతృ మూర్తిగా కన్నాంబ. యీ చిత్రంలో అద్భుతంగా నటించారు. "కలసిపుంటే కలదుసుఖం" వంటి నిత్యజీవిత సమస్యలమీదనూటిగానుసితంగా చిత్రించడములోసిద్ధహస్తులయిన శ్రీసారథి సంస్థ మరొక మహోజ్వల సాంఘిక చిత్రాన్ని మీకు అందజేస్తున్నది. ఈ చిత్రానికి భరణి స్టూడియోస్ అభినవ శ్రీ వి. యస్.

గుండమ్మ కథ

విజయవారి "గుండమ్మ కథ" త్వరలో విడుదల కానున్నది.

కలిగిన కుటుంబాలలోకూడా కలతలుండడం సహజం. వీటికి కారణాలు అనేకం ఉంటాయి. సంసారాన్ని సరిగా నడిపే నాథుడు లేకపోవడం. ఆస్తివల్ల వచ్చే అహంకారంతో అధికారం చలాయించే ఆడపెత్తనం. ఆడపిల్లల్ని గారాబంగా పెంచి పనిపాట్లు తెలియని సోమరులుగా చేయడం అల్లుళ్ళని ఇల్లరికం తెచ్చుకోవడం సవతి పిల్లల్ని పనిమనుషులుకంటే హీనంగా చూడడం, ఇటువంటివి ఎన్నో చూస్తూ ఉంటాం. వీటిని ఆధారంగా చేసుకుని ప్రతికుటుంబం చూచి నేర్చుకోవలసిన నీతిని ప్రబోధించే ఇతివృత్తంతో కమలవంతుగా ఈ చిత్రాన్ని వాగిరెడ్డి చక్రపాణినిర్మించారు. దర్శకుడు కె. కామేశ్వరరావు. వ్రాసిన పాటలకు ఘంటసాల సంగీతాన్ని సమకూర్చారు. కథ చక్రపాణి సంభాషణలు నరసరాజు వ్రాశారు. ఈ చిత్రంలో యన్. టి. రామారావు నాగేశ్వరరావు ఎస్. వి రంగారావు సావిత్రి, జమున, సూర్యకాంతం ఛాయాదేవి, విజయలక్ష్మి, రాజనాల, రమణారెడ్డి నటించారు.

కలకత్తా చలన చిత్ర రంగం

శ్రీ సత్యజిత్ రాయ్ తాను ప్రస్తుతం తయారుచేస్తున్న చిత్రం "అభిజన్"లో చివరి ఔట్ డోర్ దృశ్యాలను చిత్రీకరణ చేసేందుకు తన బృందంతో యిటవల వీరభూంజిల్లాలోని సూరికివెళ్ళాడు ఈ దృశ్యాల్ని హెలికాప్టర్ మీద నుంచి తీస్తారు. నాయకపాత్రనవహిస్తున్న సౌమిత్రిచటర్జీ యీ బృందంతో పాటు వెళ్ళాడు

• • •

దర్శకుడు హరిదాస్ భట్టాచార్జీ తన అపరాధ పరిశోధక చిత్రం "శేష్ అంక్" అనే దాన్ని నిర్మాణం ప్రారంభించాడు ప్రసిద్ధమయిన ఉత్తమ్ కుమార్ శర్మిలాటాగూరు యీ చిత్రంలో జోడించబడ్డారు. ఈ చిత్రం చేజ్ ఎక్సిక్యూటివ్ మరియు రెడ్ పాండో అనే కథకు అనుకరణ ఈ చిత్రం షూటింగ్ న్యూథియేటర్స్ స్టూడియోలో జరుగుతున్నది.

• • •

సంగీతదర్శకుడు సలీల్ చౌదురి కలకత్తాలో నిర్మించబడమన్న ఒక చిత్రానికి తాను దర్శకత్వం సంగీత దర్శకత్వం నిర్వహించనున్నట్లు "నఫెన్"తో చెప్పాడు వచ్చేజూన్ లేదా జూలైనుంచి తాను తన కాలాన్ని కథలు వ్రాయడానికి సంగీతం కూర్చడానికి కలకత్తాలో వంగ చిత్రాలకు దర్శకత్వం వహించడానికి వినియోగించనున్నట్లు కూడా సలీల్ తెలిపారు. ఈయన కథ "కాబూలీవాలా"మ నటుడు నిర్మాత ఉత్తమ్‌కుమార్ కొన్నట్లు తెలియవచ్చింది. (నఫెన్)

జనుము ఎగుమతుల్లో భారతదేశానికి నేపాల్ పోటీ

కొత్తపట్నం మే 26

జనములు గుమతులవిషయంలో భారతదేశానికి బహుశా నేపాల్ ఒక పోటీగా యెర్పడుతుంది అనాదిగా భారతదేశంనుంచి జనమును కొనే దేశం అయిన అర్జెంటైనా నాకు నుంచి పరిమాణంలో జనమును నేపాల్ అమ్మజూపినట్లు అర్థమౌతున్నది భారత దేశపు ధరలకన్న నేపాల్ ధరలు తక్కువట అంతేకాక నేపాల్ అర్జెంటైనా నుంచి కొన్ని వస్తువుల్ని కొంటానన్నది అర్జెంటైనా ప్రభుత్వం భారతప్రభుత్వాన్ని యీ రెండుదేశాలమధ్య వాణిజ్యం విస్తృతంచే సేందుకు ఒక వాణిజ్యపు ఒప్పందం చేసుకోవాల్సిందిగా కోరింది. ఈ ఒప్పందాన్ని గూర్చిన రచన యింకా యిక్కడ చర్చింపబడుతున్నది గత శీతాకాలంలో అర్జెంటైనా ప్రముఖవ్యాపారస్థుల బట్టు ఒకటి యీ దేశం సందర్శించినప్పుడు యీ దేశం అర్జెంటైనానుంచి కొన్ని వస్తువుల్ని దిగుమతి చేసుకోవాలని ప్రభుత్వాన్ని ఒప్పించేందుకు ప్రయత్నం చేసింది. భారతదేశం అర్జెంటైనా నాకు 20 000 000 ల డాలర్ల విలువగల వస్తువుల్ని ఎగుమతిచేస్తుంది'60,000 ల డాలర్ల విలువమేరకు అర్జెంటైనా వస్తువుల్ని దిగుమతి చేసుకుంటుంది. ఇతరదేశాలు అర్జెంటైనాతో వ్యాపారానికివిద్దపడడంవల్ల అర్జెంటైనా భారతదేశానికి ఏమీ అమ్మలేకపోతే యీ దేశంతో వాణిజ్యం జరపడం కష్టమౌతుందని అర్జెంటైనా వ్యాపారులు యిక్కడి వ్యాపారస్థులతో అన్నారు. (నఫెన్)

షబాజీగూడ హట్స్ యూనియన్ వారి భూమి వివాదంపై విచారణ

(ఆంధ్రభూమి విలేఖరి)

సికిందరాబాద్, మే 25

సోలకంపల్లి బాలయ్య, ప్రతివాదులైన రామస్వామి షబాజీగూడ(హాట్ యూనియన్ అధ్యక్షులు) ఛోటాజాన్ కె. జాని, బి ముత్యయ్య కార్పొరేషన్ సభ్యుడు బాబయ్యల మధ్య భూమి వివాదం బదవనగర మేజిస్ట్రేట్ విచారణ ప్రారంభించారు ఈ వివాదం జమిస్తాన్ పురం, మ్యోహగుట్టలోని 40 ఎకరాల భూమి స్వాధీనాన్ని గూర్చి నడుస్తోంది.

గుడిపెలలో నివసిస్తే చెబాతీశో కోర్టు గది నిండిపోయింది ఖిస్నో పండ్ల మండి ఆ భూమి తమ స్వాధీనంలో ఉన్నదని నవాబు గియాసుద్దీన్ ఖాన్ మండి గుడిపెలవారి సంమార్థ్యతునికి గుడిపెలలో ఉంటేవారిని వాపానికై ఆ భూమి ఉపయోగించుకొనుటకు అనుమతింపబడి ఈయబడిందనీ ప్రతివాదుల కథనం.

వాదివైపున శ్రీ ఏ ఏ యస్, కురేషీ అడ్వొకేటు సుదీర్ఘంగా వాదించి సోలకంపల్లి బాలయ్య స్వాధీనపు వాదాన్ని బలపరచే ఎన్నో వత్రాలను చాలుపు చేశారు. విచారణ పాయిదా పడ్డది.

వేలం నోటీసు

వరంగల్లులో వున్న వెటర్నరీ ఆస్పత్రి ఆవరణమునందు పరిచేయబడిన ముక్కాజాతి గేదెలు దూడలు మాల్వీజాతి అవులు దూడలు, నెల్లూరు బళ్ళారిజాతి గొఱ్ఱెలు, జమునాపరి మేకలు 15-6-62 వ తేది ఉదయము 10 గం॥ నుండి బహిరంగముగ వేలము వేయబడును. వేలములో పాల్గొనదలచిన వారు రు 100/ ధరావత్తు చెల్లించవలెను సదరు పైకము వేలము ముగిసిన వెంటనే వాపసు చేయబడును మిగిలిన వేలము వివరములు ఫారము ఆఫీసు నుండి తెలిసికొన వచ్చును.

సూపరింటెండెంటు
పాడిపశువుల అభివృద్ధి కేంద్రము
నర్సంపేట వరంగల్లు జిల్లా

అడ్—హాక్ లెదర్ బోర్డు—ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

బి. టెక్. లెదర్ టెక్నాలజీ స్కాలర్‌షిప్

లెదరు టెక్నాలజీ బి. టెక్‌లో ఒక విద్యార్థికి శిక్షణ నివ్వడానికై మద్రాసు విశ్వ విద్యాలయంలో ఒక స్కాలర్ షిప్ నెలకొల్పడానికి తీర్మానించారు. శిక్షణ 1962-63 విద్యా సంవత్సరంనుంచి ప్రారంభమై ఐదేళ్ళు వుంటుంది. ఈ స్కాలర్ షిప్‌లో హాస్టల్ లో భోజన వసతి సౌకర్యాలకు 10 నెలలకు నెలకు 100 రూపాయల స్టైపెండు నిస్తారు, ఇదిగాక ట్యూషన్ ఫీజు, పరీక్ష ఫీజు, పుస్తకాలు కొనుక్కోడానికై సంవత్సరానికి 516 రూపాయలు మ

సరిహద్దుల రక్షణకు వైమానిక దళాభివృద్ధి అత్యంత ప్రధానం

ఎయిర్ వైస్ మార్షల్ అర్జున్ సింగ్ ప్రకటన

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాదు, మే 26

ఇండియా పశ్చిమ సరిహద్దులోను, ఉత్తర సరిహద్దులోనూ దేశ రక్షణకు ప్రమాద పరిస్థితు లేర్పడి ఉన్నాయి కాబటి ఎంత మంచైనా పైలట్లు, వైమానిక సిబ్బంది అవసరమని ఏర్ వైస్ మార్షల్ అర్జున్‌సింగ్ ఇవాళ ఇక్కడ ప్రకటించారు.

"దేశ రక్షణలో వైమానిక దళం ప్రముఖ పాత్ర నిర్వహిస్తుంది కాబట్టి పటి పరిస్థితుల్లో వైమానిక దళాన్ని విస్తృతం చేయాలని భారత ప్రభుత్వం నిర్ణయించింది.

శిక్షణ పూర్తిచేసిన పైలట్లు వైమానిక సిబ్బంది స్నాతకోత్సవంలో మాట్లాడుతూ శ్రీ అర్జున్‌సింగ్ ఇలాఅన్నారు

ఉత్తర సరిహద్దులో యమాకంగా కాకపోకలు దుస్తరం. అక్కడ ఉండటంకూడా కష్టమే అలాంటి ప్రాంతంలో సరిహద్దు రక్షణకు విమాన దళ ప్రాధాన్యం అత్యధికంగా ఉంది.

విమానాలు జాగరూకతతోనడవ అవటంసరం. అజాగ్రత్తవల్లనే ప్రమాదాలు సంభవిస్తున్నాయి అని శిక్షితులమ ఆయన మందలించారు.

గ్రూప్ క్యాప్టెన్ యస్. డబ్ల్యు బాబ్ ఏర్ ఫోర్స్ స్టేషన్ కమాండింగ్ ఆఫీసరు మాట్లాడుతూ జెట్ ట్రైనింగ్ హాకిం పేటలోనూ, టాన్స్‌పోర్టు నావిగేషన్ ట్రైనింగ్ బేగం పేటలో జరుగుతున్నదని హాకింపేటలో ఏడారి శిక్షణ బేగంపేటలో ఆరు నెలలు శిక్షణ జరుగుతున్నదని తెలిపారు.

ఏర్ వైస్ మార్షల్ అర్జున్ సింగ్ విద్యార్థి ఆఫీసర్లకు వింగులు ట్రోఫీలు, మెడల్స్ బహుకరించారు.

బాలికల పాఠశాలల ఇనస్పెక్ట్రిస్ కార్యాలయం

హైదరాబాదు రీజియన్,

బషీర్‌బాగ్‌రోడ్డు, హైదరాబాదు. ఆం. ప్ర.

ప్రకటన

మహిళల ప్రత్యేక శిక్షణా కోర్సులో ప్రవేశానికి తెలంగాణా ప్రాంతం ముల్కీ శ్రీ అభ్యర్థినుల నుండి దరఖాస్తులు కోరబడుతున్నవి. మూడు సంవత్సరాలపాటు యీ శిక్షణ యిస్తారు హైదరాబాదు మసాబుటాంక్ వద్ద ఉన్న ప్రభుత్వ ప్రత్యేక మహిళా పాఠశాలలో యీ శిక్షణ యిస్తారు ఇది మహిళలకై ప్రత్యేకించబడింది.

2. విద్యార్హతలు—పూర్వపు 4 లేక 5 లేక 6 తరగతుల-(కొత్త 5లేక 6లేక 7 తరగతులు- లో ఉత్తీర్ణులైయుండుట యీ శిక్షణ కోర్సు ప్రవేశానికి కనిస సాధారణ విద్యార్హతగా పరిగణింపబడును మిడిల్ లేక 7వ తరగతి (కొత్త 8వ తరగతి) పరీక్షలో ఉత్తీర్ణులైనవారు యీ శిక్షణకు దరఖాస్తులు పంప అవసరం లేదు

తెలుగు మరియు ఉర్దు శిక్షణ బోధనాబాషగా ఉంటుంది

3 వయస్సు:—1962 జూలై 1వ తేది నాటికి అభ్యర్థినుల వయస్సు 18—35 సంవత్సరాల మధ్య ఉండాలి

4 స్థయిఫండు:— ఎన్నికైన అభ్యర్థినులకు శిక్షణా కాలంలో నెలకు రు. 80ల చొప్పున స్థయిఫండు యిస్తారు.

5 యితరత్రా యెట్టి ఆర్థిక వనరులు లేని-(అంటే అనాథలు వితంతువులు, నిరాశ్రయులు పరిత్యక్తులు) వారికి మాత్రమే యీ శిక్షణ నిర్దేశించబడింది అందువల్ల పై వర్గాలకు చెందనివారు దరఖాస్తులు పంపరాదు.

6. అభ్యర్థినులు అందరు తప్పనిసరిగా హాస్టల్‌లో ఉండాలి

7 ఎన్నికైన అభ్యర్థినులు, శిక్షణ పూర్తి అయిన తర్వాత 5సంవత్సరాల పాటు విద్యాశాఖలో పనిచేస్తామని అగ్రిమెంటు, సెక్యూరిటీ బాండ్‌లను జారీ యివ్వాలి.

8 పై షరతులను పూర్తి చేసిన అభ్యర్థినులు తమ దరఖాస్తుతో పాటు దిగువ తెల్పిన సర్టిఫికెట్ల ప్రతులను జతచేసి 1962 జూన్ 15వ తేదీలోపు అందునట్లుగా క్రింది సంతకం దారుకు దరఖాస్తులను పంపాలి.

1. విద్యార్హత సర్టిఫికెటు 2 ముల్కీ సర్టిఫికెటు 3 అభ్యర్థినికి యితరత్రా యెట్టి ఆర్థిక వనరులు లేవని విద్యాశాఖలోని గజిటెడ్ అధికారి జారీచేసిన సర్టిఫికెటు 4 వెనుకబడిన తరగతులు షెడ్యూలు కులాలు షెడ్యూలు తరగతుల విషయంలో రెవిన్యూ శాఖ లేక సాంఘిక సంక్షేమశాఖ జారీచేసిన కమ్యూనిటీ సర్టిఫికెటు

దరఖాస్తు విపరాలు

హైదరాబాదు మసాబ్ టాంక్, మహిళల ప్రత్యేక శిక్షణకు దరఖాస్తు

1. పేరు 2 తండ్రిపేరు 3 విద్యార్హతలు
4 అభ్యర్థిని యే భాషద్వారా శిక్షణ పొందదలచినది.
5 జన్మతేది 1962 జూలై 1వ తేది నాటికిగల వయస్సు.
6 క్షేమం, శాఖ -(సబ్ జ్యాస్టు)-
7. జన్మస్థలం. 8. నివాసం చిరునామా

హైదరాబాదు గన్ ఫౌండ్రీలోని మహబూబియా బాలికల పాఠశాలకు దిగువ తెల్పిన తేదీలలో ఉ 10 గంటలకు అభ్యర్థినులు తమ స్వంత ఖర్చుపై ఇంటర్వ్యూకు హాజరుకావాలి. సర్టిఫికెట్ల నిజప్రతులను వెంట తేవాలి.

1. ఉర్దుబోధనా భాషగల అభ్యర్థినులు .... 1962 జూన్ 21వ తేదిన
2 తెలుగుబోధనాభాషగల అభ్యర్థినులు .... 1962 జూన్ 22వ తేదిన

ఈ విషయంలో అభ్యర్థినులకు ప్రత్యేకంగా తల్పబడుదు.

హైదరాబాదులోని బాలికల పాఠశాలల ఇన్స్పెక్ట్రెస్ కార్యాలయంలో 1962 జూన్ 28వ తేదిన ఎన్నిక అయిన అభ్యర్థినుల పట్టికను ఉంచుతారు.

(సం) కుమారి కమల రావోలి

బాలికాపాఠశాలల ఇన్స్పెక్ట్రెస్ హైదరాబాద్ రీజను.
బషీర్ బాగ్ రోడ్డు హైదరాబాదు దక్కన్

నేటినుంచి నిరాహార దీక్షలు

—*—

హైదరాబాదు కెమికల్స్ ఫ్యాక్టరీ సమ్మెలో నూతన పరిణామం

హైదరాబాదు, మే 26

హైదరాబాదు కెమికల్స్, ఫార్మాస్యూటికల్ ఫ్యాక్టరీ కార్మికులు ఎనిమిదిరోజులుగా బైఠాయింపు సమ్మె సాగిస్తున్నారు.

ప్రాగాటూల్స్ సంస్థ కార్మికులు యీవారంలో రెండుసార్లు ప్రదర్శనలు జరిపారు.

మధ్యవర్తి తీర్పు అమలుకు సంబంధించి హైదరాబాదు కెమికల్స్ ఫ్యాక్టరీ యజమానులు దాఖలుచేసిన రిట్ పిటిషన్‌పై ఆంధ్రప్రదేశ్ హైకోర్టు తాత్కాలిక స్టే ఆర్డర్ జారీ చేసింది. గతసంవత్సరం ఏప్రిల్ నెలలో యజమానులకు విన్నవించిన తమ కోర్కెల సాధ్యాసాధ్యాలకై కార్మికులు సమ్మె జరుపుతున్నారు.

సంఘాధ్యక్షుడు శ్రీ యస్. సత్యనారాయణరెడ్డి కార్మికుల సమావేశంలో ప్రసంగిస్తూ ముందు తీసుకోవలసిన చర్యలను వివరించారు. ఇద్దరు స్త్రీలతోసహా ఆరుగురు కార్మికులు రేపు నిరాహారదీక్ష ప్రారంభిస్తారని ఆయన పేర్కొన్నారు.

(ఎ.యస్.యస్.)

తూర్పుపాకిస్తాన్ సరిహద్దులో భారత విమానానికి ప్రమాదం

—*—

నలుగురి దుర్మరణం

కలకత్తా, మే 26

దర్బాంగా సంస్థకు చెందినదకోటా రవాణా విమానం తూర్పుపాకిస్తాన్‌లోని రాజషాహి జిల్లా సరిహద్దు ప్రాంతంలో కూలిపోయి నలందు నలుగురు చనిపోయారని డాకా పౌర విమాన యానాదికారులు పకటించారు.

ఈ విమానంలో అస్సాం లోని మోర్నాయ్‌నుంచి గత గురువారం నాడు బయలుదేరి కలకత్తాకు వస్తుండగా ఈ ప్రమాదం సంభవించింది.

నూనె శుద్ధి యంత్రం అపహరణ కేసు

—*—

ముగ్గురికి మూడేసి నెలల కఠిన శిక్ష

(ఆంధ్రభూమి విశేషిని)

సికింద్రాబాదు, మే 26

సనత్‌నగర్ వద్ద కోహినూర్ గ్లాస్ ఫ్యాక్టరీలో ఎలక్ట్రిక్ మోటార్ను, నూనె శుద్ధి యంత్రాన్ని ఫ్యాక్టరీ గోదాం నుండి అపహరించారన్న నేరం పై పి. ఐలయ్య, జి. బాలయ్య జి. సత్తెయ్యలను ఉద్యోగులకు ఒక్కొక్కరికి మూడు నెలల కఠిన శిక్ష విధిస్తూ ఐదవ నగర మెజిస్ట్రేటు శ్రీ పి. రామకృష్ణ నేడు తీర్పు చెప్పారు.

ప్రాసిక్యూషన్ కథనం ప్రకారం నేరస్తులు ఒక సంవత్సరం నుండి ఎవరికి తెలియకుండా ఫ్యాక్టరీ గోదాము నుండి ఎలక్ట్రిక్ మోటార్లను యంత్రి విభాగాలనుదొంగిలిస్తున్నారు డైరక్టర్ శ్రీ మూల్ చంద్. పోలీసర్ సేనే జర్ కె. ఆర్. రంగయ్యర్ ప్రభృతులు గోదాములో వస్తువులు తనిఖీ చేసినప్పుడు అనేక వస్తువులుతక్కువవున్నట్లు కనిపెట్టటం జరిగింది.

వెంటనే వారు విషయాన్ని సనత్‌నగర్ పోలీసులకు రిపోర్టు చేశారు సబ్ ఇన్స్పెక్టరు కె. వెంకటరావునాయుడు దర్యాప్తు పారంభించారు. యింతలో నేరస్తులు దొంగతనం చేసిన సొమ్ము అమ్ముతుండగా మార్కెట్ పరియా పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ శ్రీ అయిలయ్య వారిని అరెస్టు గావించారు. దొంగతనం చేసిన సామానులో అధిక భాగం నేరస్తుల నుండి స్వాధీనపరుచు కొనబడింది

విశాఖపట్నంలో భారతీయ శ్రీ సమాజంవారి బాలబాలికల మధ్యాహ్న భోజన పథకానికి గత 9వ తేదీనాడు శ్రీమతి లలితాసచార్ ప్రారంభోత్సవం జరిపినప్పటి దృశ్యం

పంజాబ్, ఢిల్లీ, యు.పి. రాష్ట్రాలకు ఉమ్మడి విద్యుచ్ఛక్తి పథకం

న్యూఢిల్లీ, మే 26

పంజాబ్ ఢిల్లీ ఉత్తర ప్రదేశ్ రాష్ట్రాలకు ఉమ్మడిగా ఒక విద్యుచ్ఛక్తి పథకాన్ని (జాయింట్ పవర్ పూల్) ఏర్పాటు చేసి ఆ ప్రాంతాలలో ఉత్పన్నమయ్యే అత్యవసర పరిస్థితుల్ని ఎదుర్కొనాలనే ప్రతిపాదన ప్రభుత్వ పరిశీలన క్రింద వున్నదని నీటి పారుదల విద్యుత్ శాఖలమంత్రికి పార్లమెంటు కార్యదర్శి శ్రీ ఎ. ఎస్. మేథినేడు లోక్‌సభలో చెప్పారు

శ్రీ డి. సి. శర్మకు సమాధానమిస్తూ పంజాబ్ యు పి రాష్ట్రాల విద్యుత్ మండలుల ప్రతినిధులూ డిల్లీ విద్యుత్ కేంద్ర ప్రతినిధులూ కేంద్రీయ జల విద్యుత్ కమిషన్ ప్రతినిధులూ కలిసి ఏర్పడిన ఒక ఉపసంఘం ఈ మూడు పథకాలకూగల పరస్పర సంబంధాల్ని సమస్యల్ని పరిశీలిస్తుందని శ్రీ మెథి తెలిపారు.

ప్రస్తుతం పంజాబ్‌నుంచి విద్యుత్తును పొందుతున్న జమ్మూ కూడా ఈ కొత్త పథకంక్రిందకు వస్తుందా అని శ్రీ శామ్‌లాల్ సరాఫ్ అడిగిన ప్రశ్నకు జవాబిస్తూ నీటి పారుదల విద్యుత్ శాఖల మంత్రి హఫీజ్ మహమ్మద్ ఇబ్రహీం ఈ విషయం పరిశీలింప బడుతుందనీ వీలైతే జమ్మునుకూడా ఈ కొత్త పథకంలో చేర్చుకోవటం జరుగుతుంది.

పి టి ఐ.

ఉపాధ్యాయుల పదవీ విరమణ వయస్సు

అందరికీ వర్తింపజేయాలని అభ్యర్థన

హైదరాబాదు, మే 26

ఉపాధ్యాయుల రిటైర్మెంటుకు 58 సంవత్సరాల వయస్సు పరిమితిని ప్రభుత్వ ఉత్తరువులలో పేర్కొనబడినటు 80—150 అంతకు తక్కువ జీతపు స్కేలు ఉన్న ఉపాధ్యాయులకు మాత్రమేకాక తక్కిన వారికికూడా వర్తింప చేయాలని రాష్ట్ర విద్యాశాఖ మంత్రికి ఒక విజ్ఞాపన చేయబడింది

కౌన్సిల్‌లో ఉపాధ్యాయ ప్రతినిధులు శ్రీ వి. పి రాఘవాచారి ఏ. శ్రీరామమూర్తి, యస్. రామకృష్ణయ్య ప్రభృతులతో కూడిన ప్రతినిధివర్గం విద్యాశాఖ మంత్రిని నిన్నటి దినం కలుసుకొని ఈ విజ్ఞాపనను అందజేశారు.

ఉపాధ్యాయులు 60 సంవత్సరాల సర్వీసు పూర్తి చేసిన తరువాత రిటైర్మెంటు గడువును పెంచడానికి సమ్రప్రవర్తన, హెల్త్ సర్టిఫికెట్లను తీసివేయివ్వాలని పటువట్టి కూడదని కూడా వారు తమ విజ్ఞాపనలో పేర్కొన్నారు

తమకు సూచించబడిన సలహాలు శ్రద్ధగా పరిశీలిస్తానని మంత్రి హామీ యిచ్చారు

యు జి సి. స్కేలు

ఎయిడెడ్, అనుబంధ కళాశాలల యజమానులు యు జి సి స్కేళ్ళను విడిగా అమలు జరుపాలని ఉద్దేశిస్తూ ప్రభుత్వం ఉత్తరువులను జారీ చేయాలని కూడా ఈ ప్రతినిధి వర్గం కోరింది

సికందరాబాద్ హైయర్ ఎడ్యుకేషనల్ కళాశాలలో ఇంజనీరింగ్ ఇన్స్ట్రక్టర్లుగా పని చేస్తున్న వారి జీతపు స్కేళ్ళు 150—300 లకు మూడే ఇంక్రిమెంట్లను కలిపి నిర్ణయించి జీతపు స్కేలు 180—375 ను తగ్గించకుండా అలాగే ఉంచాలని ఈ ప్రతినిధి వర్గం కోరింది విజ్ఞప్తిని [illegible]

జిల్లా పరిషత్తులు [illegible] సమితులు సుపరిపాలనా [illegible] పనిచేస్తున్న ఉపాధ్యాయులకు సవరింపబడిన స్కేళ్ళ ఫలితంగా యివ్వవలసిన అదనపు మొత్తాన్ని ప్రభుత్వమే భరించాలనికూడా వారు మరొక విజ్ఞప్తిలో పేర్కొన్నారు

(ఎ. ఎస్. ఎస్.)

చనిపోయాడనుకున్న వ్యక్తి తిరిగి రాక

హైదరాబాదు [illegible]

కిందటివారం చనిపోయాడనుకున్న ఒక వ్యక్తి మూడు రోజుల తర్వాత సలక్షణంగా తన భార్య, కుటుంబ సభ్యుల ముందు ప్రత్యక్షమైన వారికి దిగ్భ్రమ కలిగించాడు

అబ్దుల్లా అనే ఈ వ్యక్తి ఎవరికీ చెప్పకుండా ఇంటినుంచి అదృశ్యమై నాడట కిందటి వారం దిల్సుఖ్‌నగర్ కాంపౌండ్ బావిలో గుర్తు ఎట్టటానికి వీలులేని ఆకారంలో ఒక మృతదేహం కనిపించింది అదే ప్రాంతాలలో నివసిస్తున్న అబ్దుల్లా భార్య ఫతీమాబీ అది తన భర్త శవమేనని భావించింది దీనికి కారణం శవంపై వున్న కొన్ని గుర్తులు ఆమె భర్తకు వున్నగుర్తుల్ని పోలివుండటమే! ఆ శవాన్ని ఫతీమాబీకి పోలీసులు స్వాధీనం చెయ్యటం ఆమె ఆశవాన్ని 'అంత్యక్రియలు' జరపటం అంతాపూర్తయింది కాని మూడు రోజులుకాగానే అబ్దుల్లా పునర్దర్శనమిచ్చి తన భార్యకూ ఇతర్లకూ సంభ్రమాశ్చర్యాలు కలిగించాడు ఇంతకీ అసలు వచ్చింది అబ్దుల్లా దయ్యమోనని కొంత సేపటివరకు చూసిన వాళ్ళంతా భయపడ్డారు కాని నమ్మదగిన మీద అతను నిజమైన అబ్దుల్లాయేనని బావిలోని శవం ఇంకెవరిదోనని నిర్ణయం కుదుర్చుకున్నారు (ఎ ఎస్.ఎస్.)

డాక్టరు చెన్నారెడ్డిపై ఎలెక్షన్ పిటిషన్ దాఖలు

హైదరాబాదు మే 26

మొన్నటి సాధారణ ఎన్నికలలో రాష్ట్రీయ సెంట్రికి ఇండిపెండెంటు అభ్యర్థిగా పోటీచేసి ఓడిన శ్రీ చిన్నారి ఇందయ్య విజయం పొందిన కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ ముత్తంపూడి హరిశ్చంద్రప్రసాద్‌పై ఎలెక్షన్ పిటిషన్ దాఖలు చేశారు

రాష్ట్ర ప్రణాళికా శాఖా మంత్రి డా॥ యం చెన్నారెడ్డిపై కూడా తాండూరు అసెంబ్లీ నియోజక వర్గంలో పోటీ చేసిన ఇండిపెండెంటు అభ్యర్థి శ్రీ నందిశేఖరశెట్టి పిటిషన్ దాఖలు చేశారు

ఇదివరకు దాఖలైన ఎన్నికల దరఖాస్తులపై విచారణ జరుపడానికి ఒక్క న్యాయమూర్తితో కూడిన ట్రిబ్యునల్ నియామకం జరిగినటు ప్రకటన వెలువడింది (ఎ ఎస్. ఎస్)

వైమానికుల శిక్షణ పొందిన అభ్యర్థులు

—*—

బేగంపేట విమానాశ్రయంలో సర్టిఫికేట్ల బహూకరణ

హైదరాబాద్ మే 26

బేగంపేట విమానాశ్రయంలో నేటి ఉదయం ఏర్పాటైన ఉత్సవంలో వైమానికుల శిక్షణ పూర్తిచేసిన అభ్యర్థులకు సర్టిఫికెట్లు బహూకరించారు. ఏర్ వైస్ మార్షల్ అర్జున్‌సింగ్ వందనం స్వీకరించారు శిక్షణ పూర్తి చేసిన అభ్యర్థులకు అభినందనలు తెలియచేశారు

హాకింపేట శిక్షణా కేంద్రంలోను, బేగంపేట శిక్షణా కేంద్రంలోను అభ్యర్థులకు శిక్షణ యివ్వబడింది

గ్రూప్ కెప్టెన్ యస్. డబ్ల్యు బాబ్ వైమానికుల శిక్షణ విషయమై సాధించిన అభివృద్ధిని వివరించారు

(ఎ యస్ యస్)

కాంగ్రెసులో మరొక సోషలిస్టు ఫోరం

—(గ)—

కేంద్ర ప్లానింగ్ మంత్రి శ్రీ నందా నాయకత్వం

న్యూఢిల్లీ, మే 26

కాంగ్రెసు అధికార వ్యవస్థతో సన్నిహిత సంబంధం కలిగివుంటూ లేబర్ ప్లానింగ్ సోషలిస్టు కార్యాచరణకై మరొక క్రొత్త సోషలిస్టు ఫోరం కేంద్ర కార్మిక మంత్రి శ్రీ గుల్జారీలాల్ నందా నాయకత్వాన ప్రారంభమైంది

ఈ ఫోరం మొదటి సమావేశంలో 18 మంది కాంగ్రెసు వాదులు (అందులో చాలా మంది పార్లమెంటు సభ్యులే) పాల్గొన్నారు

కాంగ్రెసు సంస్థ ఏకైక ఆశయంగా సోషలిజంపైన నమ్మకం విశ్వాసం ఉన్నవారికి మాత్రమే ఈ ఫోరంలో సానం ఉంటుంది

ఫోరం సభ్యులు కాంగ్రెసులో ఉన్న గ్రూపు తత్వాన్ని విడనాడి, గ్రూపు పోరాటాన్ని లేకుండా చేయడానికి కృషి చేయాలని ఫోరంతో సంబంధం పెట్టుకొని తమ స్వార్థ ప్రయోజనాల కోసం ఆ సంబంధాల్ని ఉపయోగించరాదని వివిధ సాయిల్లో సోషలిస్టు సిద్ధాంతాల ప్రచారానికై కృషిచేస్తారని ఆశయాల్లో పేర్కొనడం జరిగింది

శ్రీ నందాకు శ్రీనగర్ నుంచి ప్రధాని శ్రీ నెహ్రూ రాసిన లేఖ వాస్తవానికి నందనమిళా నాయకత్వాన ఇదివరకే ఒక గ్రూపు ఏర్పడిందని అది ఏ పరిస్థితిలోవుందో తెలియదనీ మీరు తెలిపిన ఆశయాలను తప్పకుండా పాటిస్తే ఇది కూడా ఒక గ్రూపు క్రింద తయారయ్యే ప్రమాదముందు అని అభిప్రాయపడ్డారు నోటే పత్రికా విలేకరులకు ఫోరం స్థాపనానంతరం వివరిస్తూ సోషలిస్టు పార్టీనో, లేక ఫార్వర్డు బ్లాకునో పునరుద్ధరించడం ఆశయం కాదని సోషలిస్టు పార్టీ లేక ఫార్వర్డు బ్లాకు మాదిరిగా లేక ఈ ఫోరం కాంగ్రెసులో అంతర్భాగంగా ఉంటూ కాంగ్రెసు పార్టీ క్రమశిక్షణ కట్టుబడి వుండగలదన్నారు

శ్రీ కె యల్. పోతీ కార్మిక మంత్రి శ్రీ అమర్ నాథ్ విద్యాలంకార్ శ్రీ జి యస్ మేల్కోటే, శ్రీ సి. ఆర్ పట్టాభి రామన్ డిప్యూటీ మంత్రి, శ్రీమతి సావిత్రినిగామ్ కాంగ్రెసు పార్లమెంటరీ కార్యదర్శి మొదలగు వారున్నారు. (పి. టి. ఐ)

* నగరమధ్యలో నున్నది
* సమృద్ధిగా గాలివచ్చే సౌకర్యవంతమైన గదులు
*మర్యాదతోకూడిన ఆతిథ్యం

ది రాయల్ హోటల్

నాంపల్లి రైల్వేస్టేషన్ ఎదుట
హైదరాబాద్-ద
ఫోన్ : 84462-84469

మద్రాసులో ఉన్నప్పుడు

GUPTAS' AJANTA HOTEL

గుప్తాస్ అజంతా హోటల్‌లో మకాం చేయండి
82 రాయపేట హై రోడ్
ఎయిర్ కండిషన్డ్ వసతి
స్వంతఇంట్లో ఉన్నట్లనిపిస్తుంది
ఫోన్ : 84491 (5 లైన్లు)

KRC-GA-3

Krishna COFFEE POWDER 100 PURE
VISIT SRI KRISHNA COFFEE WORKS
"SUKHANIVAS" SECUNDERABAD.

నేడే చూడండి నేడే చూడండి

శేషా ఫిలిమ్స్ వారి

* భాగ్యవంతులు *

తెలుగు

రాజసులోచన, ఇ వి సరోజ, లక్ష్మీరాజ్యం, ఎమ్ జి రాంచంద్రన్ ఎమ్ ఆర్. రాధ, నంబియార్.

సంగీతం ఘంటసాల | నిర్మాత కె. వి. ఆర్. చౌదరి | దర్శకత్వం పి. నీలకంఠం

దీపక్ హైదరాబాద్ | చిత్ర సికిందరాబాద్

రోజు 3 ఆటలు ; 3—00, 6—00, 9—30

ప్రభాత్ ఖమ్మం | శ్రీప్రభాత్ నిజామాబాద్

—వాణి రిలీజ్—

రాజధాని వార్తలు

హైదరాబాదు మే 26

ప్రభుత్వ యాజమాన్య సంస్థలైన మదరసే ఆలియా సకలార్ సాధిక ఉన్నత పాఠశాలలోను హైదరాబాదు మహబూబియా బాలికల ఉన్నత పాఠశాలలోను ఉన్నత పాఠశాలలో తరగతులలో రాబోవు విద్యా సంవత్సరంనుండి తెలుగు బోధనా భాషగా ప్రవేశపెట్టనున్నారు

ఇంత వరకు పాఠశాలల్లో ఉర్దూ హిందీలు మాత్రమే ప్రధాన భాషలుగా ఉండినవి (ఎ ఎస్ ఎస్.)

* * *

పబ్లిక్ హౌజు నిర్మాణాలలో కార్మికులకు సర్వోన్నత న్యాయస్థానం నియమించిన ఎడాల్జీ కమిషనరు కార్మికుల విషయంలో మూడుమాసాల వరకు హైదరాబాదు హుస్సేన్ సాగర్ పనిని నిలుపుదల చేయాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆజ్ఞలు జారీ చేసింది

(ఎ ఎస్. ఎస్)

* * *

గతరాత్రి మోజంజాహీ మార్కెటు దగ్గర అయిదుగురు గుండాలమధ్య జరిగిన కొట్లాటలో ఒకరు గాయపడ్డాడు [illegible] అనే పేరుగల సయ్యద్ అక్బర్ నివసించుటలోని అతని [illegible] తీవ్రంగా నిలుగురు వ్యక్తులు అక్బర్‌పై దాడి చేసారు వారిమధ్య పాత వైరాన్ని పురస్కరించుకొని కొట్లాట ప్రారంభమైంది. జబ్బార్ అనే వ్యక్తి సయ్యద్ అక్బర్ ని కత్తితో పొడిచి తన ముగ్గురు స్నేహితులతో పారిపోయాడట సయ్యద్ అక్బర్‌ని ఉస్మానియా ఆస్పత్రిలో చేర్చారు. అతడు సన్నుగిగా కోలుకొంటున్నాడు నేరస్తులు పరారీలో ఉన్నారు. బేగం బజార్ సబ్ ఇన్స్పెక్టరు శ్రీ పి.జనార్దన రెడ్డి దీని విచారణ చేస్తున్నారు

ఆసుపత్రిలో కాలుజారి వృద్ధుని మరణం

హైదరాబాదు, మే 26

ఫిమవరం కాపురస్థుడు రాఘవులు అను 60 సంవత్సరాల వృద్ధుడు ఉస్మానియా ఆసుపత్రిలో వార్డ్ పేషంటు శాఖనుండి ఆసుపత్రి భవనంలోకి అత్యవసర చికిత్స పొందుతూన్న అతని భార్యను చూచుటకై పోయి 24 మే నాడు కాలు జారివడి మరణించారు

ఆసుపత్రిలో పాదాదారాళ్ళు పఱచి ఉన్నాయి వీళ్ళు చల్లనందున ఆదురదృష్టవంతుడు కాలుజారి పడి తలకు తీవ్రమైన గాయమైనందున మరణించాడు (ఎ ఎస్ ఎస్.)

మద్రాసులో నాల్గవ తరగతి నుంచి ఇంగ్లీషు బోధన

మదరాసు మే 26

రాబోవు సంవత్సరం నుండి మదరాసు రాష్ట్రంలో బాలబాలికలకు నాల్గవ తరగతికి బదులుగా నాల్గవ తరగతి నుండే ఇంగ్లీషు బోధిస్తారు.

మెరిసిపోయే అధికమైన తెలుపుదనానికి !!

స్కై లార్క్

"అల్ట్రావైలెట్ ఖాళీ వాడండి"

SKY LARK

ఒక చిటికెడువేస్తే తెల్లబట్టలు మరింత తెలుపవుతాయి
భారతదేశంలో తయారు చేయబడింది
పి. ఎమ్ పి (ఇండియా)
ఓల్డ్ రోడ్, అహ్మదాబాద్

Lustrine (India)

6వ దిగ్విజయ సంయుక్తవారం !

వరలక్ష్మి పిక్చర్స్ వారి

★ దక్షయజ్ఞం ★

దర్శకత్వం : కె. బి. నాగభూషణం

ఎన్. టి రామారావు, ఎస్. వి. రంగారావు నాగయ్య రాజనాల, బాలకృష్ణ పద్మనాభం, దేవిక, కన్నాంబ రాజశ్రీ మీనాకుమారి

సాగర్ హైదరాబాదు

ఆటల సమయాలు : 2—30, 6—00 9—30

లక్ష్మి వరంగల్ | సుందర్ ఖమ్మం | మోహన్ నిజామాబాదు

12వ సంయుక్తవారం !

బి ఏ ఎస్ ప్రొడక్షన్స్ వారి

భీష్మ

ఎన్ టి రామారావు అంజలి గుమ్మడి, హరనాథ్, ప్రభాకరరెడ్డి, రేలంగి ధూళిపాళ

అశోక్ హైదరాబాదు | మనోహర్ సికిందరాబాద్

ఆటల సమయాలు : 2—30, 6—00, 9—30

మార్కండేయ-వరంగల్

—పూర్ణా రిలీజ్—

ఉగాండా ఘర్షణలో 60 మంది మృతి

కంపాలా (ఉగాండా) మే 26

ప్రభుత్వ సాయుధ దళాలతో జరిగిన సంఘర్షణలో వెయ్యిమంది స్థానిక తెగలవారిలో 60 మంది మరణించారని ప్రధాన మంత్రి శ్రీ మిలన్ ఓబోట్ నిన్న ప్రకటించారు

ఇంతకుముందు వచ్చిన ఒక అధికార వార్త ప్రకారం ఈ సంఘర్షణకు అసలు కారణం రెండు స్థానిక తెగలవారిమధ్య జరిగిన పోరాటం 'సక్' తెగవారు 'పి ఫుడ్' తెగవారిపై దండెత్తి అనేక మంది స్త్రీలనూ పసిపిల్లల్నీ చంపి పశువులను కొంగిలించుకొని పోయారు 'పెయుస్' తెగ 'సక్' తెగపై దాడి చేసి ప్రతీకారాన్ని తీర్చుకొన్నది చనిపోయిన 31 మందిలో స్త్రీలూ పిల్లలూ ఎక్కువగా వున్నారు మున్న ప్రభుత్వ సైన్యదళాలతో జరిగిన సంఘర్షణలో ధ్వంసమైనవారు 'పెయస్' తెగకు చెందినవారు —(రాయిటర్.)

* కాజేపల్లి గూడెం మే 26

భీమ గోదావరి పబ్లిక్ స్కూల్ లో వున్న పిల్లలు పెరికలు పురగిరి జాతీయ లను, ఆదిమజాతులుగా గాక రాష్ట్రంలోని తెనుకబడిన తరగతుల వారిగా పరిగణించ వలసిందిగని శ్రీ జి ఆర్ వర్మ ముఖ్య మంత్రికి తెలియ జేసారు

వ్య వి.)

లారీ ప్రమాదంలో నలుగురి దుర్మరణం

(ఆంధ్రభూమి విలేఖరి)

హైదరాబాదు మే 26

కర్నూలు జిల్లా రామ కృష్ణాపురం క్వారీ మండి బుధవారంనాడు సాయంకాలం రాతిపలకలు తెస్తున్న ఒక లారీ బోల్తాపడి నలుగురు మనుష్యులు చనిపోయారని ఇచ్చటి పోలీసు స్టేషన్ కార్యాలయానికి అందిన వార్త వల్ల తెలుస్తున్నది

ఆలారీ రాతి పలుకలను చేరవేస్తూ ఉండిందని అది బోల్తాపడగానే లారీలో ఉన్న నలుగురు వ్యక్తులూ ఆరాళ్ళకింద పడి నలిగి మరణించారనీ ఇద్దులు గాయ పడ్డారనీ నివేదిక తెలుపుతుంది. బనగానపల్లి పోలీసు డిప్యూటీ సూపరింటెండెంటు దర్యాప్తు చేస్తున్నారు.

10 వ దిగ్విజయ సంయుక్త వారం!

కమల్ హైదరాబాద్ | రాజేశ్వర్ సికింద్రాబాద్ | శ్రీనివాస్ వరంగల్ | అశోక్ నిజామాబాద్

ఆటల వివరాలు 2-30, 6-00, 9-30

"మంచిమనసులు" తెండితెర పుస్తకం అమ్మకానికి సిద్ధంగా ఉన్నది. వెల 0.75 పై. పోస్టేజి అదనం కాపీలు వలయువారు. మధుబుక్స్, మొగల్ రాజపురం విజయవాడ-4 చిరునామాకు వ్రాయండి.

నేటి అత్యుత్తమ రేడియో

వెలిక్రాఫ్ట్

"కామెట్" ఎ.సి.



* తొమ్మిది పడ్డ్లతో 6 నవీన వాల్వులు
* 8" × 4" హెవీ డ్యూటీ స్పీకర్
* 9 బ్యాండ్లు ఆల్ వేవ్ రసీవర్‌తో
* లోలోడైన్ గ్రీము ఫినిషుతో చక్కగా పాలిష్ చేయబడిన వాల్నట్ వెనీర్ క్యాబినెట్

Rs. 300 including excise & excluding local taxes

GENERAL RADIO CORPORATION NEW DELHI-1.

అనుమతిపొందిన ఎజెన్సీలు:

* ఎస్ వి జేసీ రేడియో అండ్ ఎలక్ట్రికల్స్ అబిడ్ రోడ్, హైదరాబాదు
* రేడియో టెక్నికల్ కంట్రైస్ రాష్ట్రపతిరోడ్ సికింద్రాబాదు.
* రేడియో సెంటర్ రాష్ట్రపతిరోడ్ సికింద్రాబాదు.
* శ్రీ సాయి రేడియో హౌస్, నల్లగొండ

వ్యాపార సరళి

కొత్తూరు సీతయ్య గుప్త
ఫోన్ 4255

100 కిలోగ్రాముల తూకం

శనివారం 26-5-1962

సన్నబియ్యం కొ॥	62-00	77-00
ముతక బి॥	49-50	52-00
అక్కుళ్ళు	57-50	60-00
19 నెం బి॥	50-00	55-00
గొట్టె	45-00	46-00
24 నెం బి॥	—	66-00
యం కె కె. బి॥	63-00	65-00
కుసుమ బి॥	59-00	60-00
తెల్ల జొన్నలు	44-00	46 —
చట్టీ ..	37-50	40-00
పచ్చ ..	37-00	38-00
పసుపు	172-00	175-00
ఎర్ర కందులు	48-50	50-25
పెద్ద కందులు	53-00	55-00
పెసలు	48-00	50-50
మినుములు	75-00	79-00
సెనగలు	45-50	47-00
ఉలవలు	28-25	28-50
తెల్లం	46-00	49-00
మిర్చి	126-00	208-00
చింతపండు	68-00	90-00
ఉల్లిగడ్డ	9-50	12-00
గోధుమలు	84-00	64-00
నుక్క గోధుమలు		
కుసుమలు	58-00	60-50
నువ్వులు	110-00	135-00
పలుకు	76-00	81-00
పెద్ద ఇలాతి	108-00	104-00
ఆముదాలు	62-00	62-50
వత్తి గింజలు	84-50	87-00
నూనె 10 కి॥ గా	18-60	18-62
పెద్ద కందిపప్పు	69-00	70-00
చిన్న కందిపప్పు	62-00	65-00
మినప పప్పు	100-00	105-00
పెసర పప్పు	70-00	72-00
సెనగ పప్పు	52-00	56-00
పిరి సెనగ పప్పు	62-00	63-00
లంక పప్పు కొ॥	48-00	50-00
ధనియాలు కొ॥	56-00	62-00

దెబ్బిడి భూమయ్య నారాయణ
వెండి బంగారం నగల వర్తకులు
సిద్ధంబరి బజార్
ఫోన్ 5260

తేజా బంగారు	126-25
కిసాన్ మార్కు బిళ్లలు	126-50
వెండి కిలో	227-00
" 10 గ్రాములు	2-30
పవరన్	95-00

బొంబాయిమార్కెట్

బొంబాయి మే 26

బులియన్:	
వెండి రెడి	221-30
వాయిదా	218-80
బంగారం రెడి	126-40
వాయిదా	128-25
పవరన్	99-00
ప్రత్తి-బెంగాల్ రెడి	229-269
ఉప్పూ-దొలేరా	213-219
తెల్లా	229-256.90
విజయ-లోన్	259-293

నూనెగింజల [వాయిదా]

ఆముదాలు (జూన్)	164-75
వేరు సెనగ (మే)	304-25
అవిశె (జూన్)	38-37
వత్తి గింజలు (జులై)	99-75

నూనెగింజలు (రెడి)

వేరుసెనగ పెద్దవి	43-25
(నిజాం)	44-00
కోరమాండల్	45-25
అవిశె పెద్దవి)	37-00
.. (చిన్నవి)	35-37
ఆముదాలు (మద్రాసు)	33-50
పెద్దవి)	31-50
వేరు సెనగమూసె రెడి	17-75
అవిశెమూసె రెడి	15-60
ఆముదం మొదటి రకం	14-30
రెండవ రకం	14-60
కొబ్బరి మూసె	27-25
మిరియాలు	174-00
పాదరసం	21-00
కర్పూరం (రెడి)	17-50
లవంగాలు	320-13
రాగితుక్కు	580-00
పసిం	060-00

రైల్వే మజ్దూర్ సంఘ సమావేశం

నాగపూర్ లో ఏర్పాటు

హైదరాబాదు మే 25

జాతీయ రైల్వే మజ్దూర్ సంఘ వార్షిక సమావేశం యీనెల 28 నుంచి 30 వరకు నాగపూర్ లో జరుగుతుందని ప్రధాన కార్యదర్శి శ్రీ పీటర్ అల్వారస్ నేడిక్కడి తెలియ జేశారు.

దేశం అన్ని ప్రాంతాల నుంచి సుమారు మూడువందలమంది ప్రతినిధులు సమావేశానికి హాజరుకావచ్చునని శ్రీ అల్వారస్ విలేకరులతో అన్నారు.

పార్లమెంటు సభ్యుడు శ్రీ ఏ. వి. బాక్‌పాయ్ సమావేశాన్ని ప్రారంభిస్తారని తెలుస్తున్నది.

కేంద్రప్రభుత్వోద్యోగుల సమ్మె సందర్భంగా ఉద్యోగంనుంచి తొలగించబడిన వారిని తిరిగి నియమించే విషయమై ప్రభుత్వం యిచ్చినహామీ నిరైల్వే అధికారులు ఇంతవరకు అమలు పెట్టనందుకు శ్రీ అల్వారస్ విచారం ప్రకటించారు. బర్తరఫ్ అయిన 102 మంది రైల్వే ఉద్యోగులను తిరిగి నియమించాలని ఆయన కోరారు. ప్రభుత్వం పార్లమెంటులో యిచ్చిన హామీని వెంటనే అమలు పరచేటట్టు రైల్వే అధికారులను ఆదేశించవలసిందిగా కేంద్రమంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రికి రైల్వేమంత్రి శ్రీ స్వరణ్ సింగ్‌కు తాము విజ్ఞప్తి చేసినట్లు శ్రీ అల్వారస్ తెలియచేశారు.

(పి. టి. ఐ)

ఆకాశవాణి

సోమవారం 28-5-62

హైదరాబాద్-ఎ

405.4 మీ (740 కిలోసై)

ఉ॥ 6-30 మంగళ హారతి 6-35 భక్తిరంజని 6-55 కార్యక్రమ వివరణ 7-00 తెలుగులో వార్తలు 7-15 సంగీతశిక్షణ (విజయవాడ నుండి రిలే) 7-30 గంగూబాయ్ హంగల్ ఖయాల్ 8-00 ఆంగ్లమున వార్తలు 8-15 హిందీలో వార్తలు 8-30 హిందూస్థానీ సంగీత శిక్షణ రాగ కాఫీ 8-45 ప్రసార సమాప్తి

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమము (విజయవాడనుండి రిలే) 1-00 బుర్డి లక్ష్మీనాయుడు 1-30 విశ్వవిద్యాలయాలకు శ్రీ పాదసుబ్రహ్మణ్యశాస్త్రి జీవితము సాహిత్యము ప్రసంగము గోరాశాస్త్రి 1-50 తెలుగులో వార్తలు 2-00 హైదరాబాద్ వి వలె 2-10 ఉర్దూలో వార్తలు 2-20 హైదరాబాద్ వి వలె 2-30 వాతావరణ సూచన ప్రసార సమాప్తి

సా॥ 6-00 సాయంకాల ప్రకటనలు 6-05 ప్రాంతీయ వార్తలు 6-15 కదంబ కార్యక్రమము (హిందీ) 7-00 తెలుగులో వార్తలు 7-15 సోప్ - టు సోప్. కె. ఎమ్. జేగీ 7-30 కర్ణాటక సంగీత రసేరీ (విజయవాడనుండి రిలే) 8-55 నేడు పార్లమెంటులో (ఢిల్లీ నుండి రిలే) 9-00 ఆంగ్లమున వార్తలు 9-15 ఉర్దూలో వార్తలు 9-30 ఆంధ్ర ప్రదేశపు జానపద గేయాలు (విజయవాడనుండి రిలే) 9-45 ధ్వని మాగజైన్ కార్యక్రమము 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి

హైదరాబాద్-బి

60.12 మీ (4990 కిలోసై)

ఉ॥ 6-30 హైదరాబాదు ఎ వలె 7-45 ప్రసార సమాప్తి.

ప్రసారము 1 (తరువాయి)

49.02 మీ (6120 కిలోసై)

8-00 హైదరాబాదు ఎ వలె 8-45 వ్రసారసమాప్తి.

42.02 మీ (7140 కిలోసై)

మ॥ 12-30 హైదరాబాదు ఎ వలె 2-00 బుర్డి లక్ష్మీనాయుడు 2-30 వాతావరణ సూచన. ప్రసార సమాప్తి.

60.12 మీ (4990 కిలోసై)

సా॥ 6-00 హైదరాబాదు ఎ వలె 6-15 గ్రామస్థుల కార్యక్రమము 7-00 తెలుగులో వార్తలు 7-15 గ్రామస్థుల కార్యక్రమము 7-30 హైదరాబాద్ ఎ వలె 9-15 లలిత సంగీత: 9-30 హైదరాబాద్ ఎ వలె 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ

367.1 మీ (840 కిలోసై)

ఉ॥ 6-30 తెలుగులో దయచ 6-35 భక్తిరంజని: (హైదరాబాద్ నుండి రిలే) 6-55 ప్రసార విశేషాలు 7-00 తెలుగులో వార్తలు 7-15 సంగీతశిక్షణ 7-30 హైదరాబాద్ ఎ వలె 8-00 ఆంగ్లమున వార్తలు 8-15 హిందీలో వార్తలు 8-30 ప్రసార సమాప్తి

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమం 1-00 లక్ష్మీనరసమ్మ: వీణ 1-30 విశ్వవిద్యాలయాలకు (హైదరాబాద్ నుండి రిలే 1-50 తెలుగులో వార్తలు 2-00 వాతావరణ సూచన ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వార్తలు 6-15 గ్రామస్థుల కార్యక్రమము 7-00 తెలుగులో వార్తలు 7-15 గ్రామస్థుల కార్యక్రమము 7-30 వేమవరంలో జరిగిన కచేరీలనుండి కొన్ని ముక్కలు 9-00 ఆంగ్లములో వార్తలు 9-15 హార్మోనీ టి. ఎస్. మణి అయ్యర్ మృదంగం 9-30 ఆంధ్రప్రదేశపు జానపద గేయాలు 9-45 ధ్వని మాగజైన్ కార్యక్రమము (హైదరాబాద్ నుండి రిలే) 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

విద్యుచ్ఛక్తి కొరత నివారణకై చర్యలు

—:(o):—

తక్షణం గైకొనాలనిరాష్ట్రపతి, కేంద్ర ప్రభుత్వాలకు ఎ. పి. టి. యు. సి. విజ్ఞప్తి

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాదు మే 25

తెలంగాణాలో విద్యుచ్ఛక్తి సరఫరాలో 20శాతంకోతపట్టతీవ్ర ఆందోళనను పకటిస్తూ ఈ పరిస్థితిని అరికట్టేందుకై తక్షణ చర్యలు గైకొనాలని రాష్ట్రపతి కేంద్ర ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేస్తూ ఆంధ్రప్రదేశ్ ట్రేడ్‌యూనియన్ కాంగ్రెస్ కార్యవర్గం నేడిక్కడ తీర్మానించింది

ఆంధ్రప్రదేశ్ ట్రేడ్‌యూనియన్ కాంగ్రెస్ కార్యవర్గం రెండురోజుల పాటు ఇక్కడ సమావేశమైంది

ఈ కార్యవర్గ సమావేశాలకు శాసన మండలి సభ్యుడు శ్రీ మక్దుం మోహియుద్దీన్ అధ్యక్షతవహించారు శాసన సభలో ప్రతిపక్షనాయకుడు శ్రీ పి సుందరయ్య ప్రత్యేక అతిథిగా ఈ సమావేశానికి హాజరయ్యారు. కార్మికసంఘ విషయాలపై మొత్తం 18 తీర్మానాలను కార్యవర్గం ఆమోదించింది

విద్యుచ్ఛక్తి కోతవల్ల పరిశ్రమల విస్తృత పథకాల అమలులో నిలువుదల జరుగుతుందని కార్యవర్గం తన తీర్మానంలో పేర్కొన్నది

గ్రామీణ విద్యుదీకరణనూ, ఇతర నిర్మాణ కార్యకలాపాలనూ అపుచేస్తూ రాయలసీమలో 250 మంది విద్యుచ్ఛక్తి పనివారిని విశాఖపట్నం కన్‌స్ట్రక్షన్ సర్కిల్ లో కొంతమందిని పనినుంచితొలగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం గైకొన్న చర్యను కార్యవర్గం తీవ్రంగా ఖండించింది.

విద్యుచ్ఛక్తి ఉత్పాదనకై ద్వితీయ ప్రణాళికలో నిర్దుష్టమైన పథకాన్ని రూపొందించక పోవడం ప్రస్తుత సంక్షోభానికి మూలకారణమని రాష్ట్ర ప్రభుత్వంపై కార్యవర్గం ఆరోపణ చేసింది

రామగుండం బొగ్గుగనుల ప్రాంతంలో తక్షణమే ఒక థర్మల్ స్టేషన్‌ను నెలకొల్పాలని భారత ప్రభుత్వాన్ని కార్యవర్గం కోరింది

విద్యుచ్ఛక్తి శాఖలో తొలగించిన పనివారిని తిరిగి చేర్చుకోవాలని ఈతొలగింపు కార్యక్రమాన్ని ఇంతటిలో ఆపు చేయాలని రాష్ట్రకేంద్ర ప్రభుత్వాలకు కార్యవర్గం విజ్ఞప్తి చేసింది.

కొత్తగూడెంలోని కార్మికుల మర్పణలలో పనివారిపై అనేక నేరాలు ఆరోపిస్తూ ఈ సంఘ కార్యదర్శితో సహా కార్మికులను అరెస్టు చేయడాన్ని కార్యవర్గం విమర్శించింది.

ఇంజనీరింగ్ వర్కర్ల వేతనాల నిర్ణయానికై ఒక సంఘాన్ని నియమించాలని కేంద్ర ప్రభుత్వానికి కార్యవర్గానికి విజ్ఞప్తి చేసింది ప్రభుత్వోద్యోగుల కిరువు భత్యాన్ని కనీసం రు 10 లు హెచ్చించాలని స్థానిక విద్యాశాఖ సిబ్బంది కరువు భత్యాన్ని బేసిక్ వేతనంలో విలీనం చేయాలని కార్యవర్గం అభ్యర్థించింది. అన్ని ప్రభుత్వ శాఖలలోని సిబ్బంది వేతనాలనూ హెచ్చించాలని కూడా విజ్ఞప్తి చేసింది

హోటల్, సినిమా పరిశ్రమలకూడా కనీస వేతనాలను తక్షణమే నిర్ణయించాలనీ హైదరాబాద్ ఆంధ్ర దుకాణాల చట్టాలస్థానే సమగ్ర శాసనాన్ని రూపొందించాలని కూడా కార్యవర్గం సూచించింది

వివిధ పారిశ్రామిక కేంద్రాలలో ఐ. యన్, టి యు సి. అనుబంధ సంస్థలు అత్యాచారాలను అరుపుతున్నదని కార్యవర్గం విమర్శించింది.

ప్రభుత్వ యాజమాన్య పారిశ్రామిక సంస్థల సిబ్బంది వేతనాలను సవరించాలనీ హైవేస్ పబ్లిక్ వర్క్స్ శాఖలోని వర్క్ చార్జెడ్ పనివారి కోర్కెలమతీర్చాలనీ కార్యవర్గం అభ్యర్థించింది.

రాష్ట్ర ప్రభుత్వ మదుపు అనుబంధ సంఘం రూపొందించిన ముసాయిదా నిబంధనలలో కొన్నిటిని కార్యవర్గం వివరించింది,

యథాలాపం

(2వ పేజీ తరువాయి)

వర్షపడింది. ఎన్నడూ చిరునవ్వు ఎరగని హిందీ పండితుల పెదవులపైకూడా చిరునవ్వు రేఖలు శాస్త్రశాస్త్రగా తాండవించాయి అన్ని రంగాలలోమహాపురుషులతోసమానమైన వాళ్ళమని స్త్రీలు భావించడం మొదలెట్టారు వెనుకబడిన జాతులు వర్గాలు కూలాలు, గిరిజనులు మహిళా సమాజాలు, అవకాశాలకు ప్రచారకులు చేనేత వారు నాచురోపతి డాక్టర్లు ఆయుర్వేదభిషక్కులు, హిందీ భాషోద్యమ వాదులు భారతదేశం "సర్వతోముఖ స్వస్వరూపంలో" మేలుకొని సాగింది దొరకలేదు కలెక్టర్ కి గుర్రపు స్వారీ, హాంటింగూ, షూటింగూ రావక్కరలేదు. అతను దేశాలు తేసుకుని పరివారంగా దిగడు వరీజుకు ఇంగ్లండ్ వెళ్ళక్కర్లేదు. అతనికైనా సేవలో డ్రెస్ లాలు అవసరమైతే ఉత్తరీయం కూడా ధరించవచ్చు అతనూ ప్రజా సేవకుడే. ఒక మామూలు శాసన సభ్యుడు-కన్నెర్ర చేస్తే-అతనికి బదిలీ ఉత్తర్వులు ఇస్తే వచ్చేస్తాయి.

కలకత్తా మహాశయుడు నూతన భారతావనిలో తనమ తాను చక్కగా అన్వయించుకున్నాడు తామరాజకీయ బాధితుడు అయిదెకరాల మాగాణి భూమి గ్రాంటు చేయించుకుని దాన్ని అమ్మి తన స్వన్దిలంలో గజం 50 రూపాయలుకిమ్మత్తులేసేమాంచి పాశాస్ సైట్స్ కొన్నాడు స్వగృహం కట్టించుకున్నాడు కొన్ని సభ్రాలు కట్టించి అద్దెల కిచ్చాడు పార్టీలకూ అధిష్ఠాన వర్గీయులకూ మధ్య సంజయుడిగా ఉండి ఒకలవ వెనకేసుకున్నాడు ఒక స్వాములవారినిఆశ్రయించిదీక్షాస్వీకారం చేసాడు ఆస్తిగల ఒక చిత్తంతువుకు గార్జియన్ గా వ్యవహరిస్తున్నాడు. పిల్లల్ని పెంచి పెద్దచేసి ఉద్యోగాలు వేయించుకున్నాడు అయి తే పాపం అతనేం మంత్రివర్గంలో సభ్యత్వాన్ని కోరలేదు. పదోటక మంత్రి నీడలో నుంచుని సంతృప్తివడి కడుపులో చల్లకదలకుండా కూచున్నాడు ఇప్పుడు కలకత్తా మహాశయుడు గొప్ప వేదాంతి

తాత్వికుడు సాహిత్యవేత్త. గాంధిని గురించి మాట్లాడాలంటే అతనేమాట్లాడాలి రవీంద్ర శత జయంతిలో రవీంద్రుని కవితాస్వారస్యాన్ని అభివర్ణించాలంటే అతనే అభివర్ణించాలి కాఫీ హోటల్ కు, ఖద్దరు దుకాణానికి హిందీ ట్యూటోరియల్ కాలేజీ ఓపెనింగ్ కెరమని జరపాలంటే అతనే జరపాలి. ఇంతకన్న భారత స్వాతంత్ర్యోద్యమ చరిత్రకు రాజీనామా పనేముంది

(వల్లంకొండ)

సారవానే పతనవార్త

అసత్యమట

బియస్ కైస్. మే 26

ఢిల్లీ లాహోర్ రాజధాని పాకిస్థాన్ లాహోర్ ఖలాల స్వాధీనమైనట్లు గా కాంకార్ నుంచి వార్త నిరాధారమని ఆనగరం నుంచి ఆమ్ ఖలాల అధీనంలో ఉన్నదనీ లాంగ్ ఎంతవాద పక్షుత్వభద్రతాశాఖ నేడు ప్రకటించింది.

Printed by K. R Partabhiram B A for the Proprietors at the Deccan Chronicle Press. 3b Sarojini Devi Road, Secunderabad Managing Editor & Publisher. K. R. Nandagopal L.M.E.E., Editor: Gora Sastri.

సావర్కర్ 80వ జన్మ దినోత్సవం

హైద్రాబాదులో జరపడానికి ఏర్పాట్లు

హైద్రాబాదు, మే 26

శ్రీ వి డి. సావర్కర్ రచనలను తెలుగు హిందీ, మరాఠీ భాషల్లో ప్రచురించి ప్రచారం చేసే ఉద్దేశ్యంతో స్థాపించబడ్డ సావర్కర్ సాహిత్యమండలి ఆయన 80వ జన్మదినోత్సవాన్ని ఈ నెల 27, 28 తేదుల్లో ఇక్కడ జరప డానికి తీర్మానించింది

మండలి సమావేశంలో ఈ క్రింది కార్యవర్గ సభ్యులెన్నుకోబడ్డారు అధ్యక్షుడు రిటైర్డు సివిల్ సర్జన్ శ్రీ జి వి ఆలూర్కర్, కోశాధికారి, శ్రీ వి ఎస్ పోద్దార్ ప్రధాన కార్యదర్శి శ్రీ యస. జి పడ్కే, శ్రీ ఎస్. బి. కుంటే

చిన్నపిల్లల ప్రశ్నోత్తరాలు

1. ఏ అందమును వల్లఅందమని పిలుతుకు?
2. ఏ చుట్టరికపు మిఠాయిలు రుచికరంగా ఉంటాయి?

నైజామ్ సుగర్ ఫ్యాక్టరీ లిమిటెడ్,
హైదరాబాదు (ఎ.పి.)

డయర్ మకిన్ ట్రేడర్స్ లిమిటెడ్
స్థాపన 1855
ఫ్యాక్టరీలు: సోలాన్ ట్రేడర్ + లక్ష్మి డిస్టిలరీ + కసౌలీ డిస్టిలరీ
మోహన్ నగర్ ట్రేడర్ + ఎల్లయిడ్ ఇండస్ట్రీస్ (యు.పి)

31-5-62న 2-30 గంటలకు మ్యాట్నీతో విడుదల!

శ్యామ్ ప్రసాద్ మూవీస్ వారి

స్వర్ణగౌరి

కాంతారావు, కృష్ణకుమారి, పద్మనాభం, సంధ్య, లక్ష్మీదేవి, ఉదయకుమార్

దర్శకత్వం వై. ఆర్. స్వామి, ఎమ్. ఎ. | సంగీతం ఎమ్. వెంకటరాజు

అశోక్ హైదరాబాద్ | మనోహర్ సికింద్రాబాద్ | మార్కండేయ వరంగల్

మోహన్-నిజామాబాద్ -అగస్త్య పిక్చర్స్ రిలీజ్-

నేడే చూడండి! | నేడే చూడండి!!

రాజశ్రీ ప్రొడక్షన్స్ వారి

ఆరతి

నిర్మాత మణిమజుందార్ | సంగీతం రోషన్ | పాటలు మజరూహ్

అశోక్ కుమార్, సీతాకుమారి, పద్మిని కుమార్, శశికళ, సీనియర్ నటీనటులు

రాయల్ -హైదరాబాద్ | మినర్వా-సికింద్రాబాద్

ఆటలు 3 ఆటలు: 12-00, 3-00 6-15, 9-30 | ఆటలు 3 ఆటలు: 3-00, 6-15, 9-30

టాకీస్ థియేటర్లవద్ద ఆటలసమయాలలో ఎడ్వాన్స్ బుకింగు గలదు

థియేటర్లవద్ద "ఆరతి"లో సీతాకుమారి చిత్రంతో అందమైన కాలెండర్లు 0-50 కు దొరుకును సినిమా టికెట్లున్న వారికి సగం రేటుకి అనగా 0-25 న. పై. కె దొరుకును.

స్టేట్ హైదరాబాద్ | తీరందాజ్ గుల్బర్గా | దీపక్ లాహూర్